జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | మంగళవారం 10 నవంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 129 | పేజీలు : 8 | వెల : 1/-

RNI NO.APTEL/2010/36516



శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమీపాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com

రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం



టిప్పర్ లారీని వెనకాల నుంచి ఢీకొన్న ఆటో ట్రాలీ

ముగ్గురు మృతి, పదిమందికి గాయాలు, ఇద్దరు పరిస్థితి విషమం

మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలింపు

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రాజేంద్రనగర్ పోలీసులు

శంషాబాద్ నుంచి మొయినాబాద్ వెళ్తుండగా ఘటన





మైలార్దేవ్‌పల్లి,కాటేదాన్ భారీ అగ్నిప్రమాదం



మైలార్దేవుపల్లి లోని ప్లాస్టిక్ గోడౌన్ లో, కాటేదాన్ లోని ప్లైవుడ్ కంపెనీలో చెలరేగిన మంటలు

భారీగా ఎగిసిపడ్డ మంటలు, దట్టమైన పొగతో పరుగులు తీసిన స్థానికులు

రెండు అగ్ని ప్రమాదాలలో 10 ఫైరింజన్లతో మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది

లక్షల్లో ఆస్తి నష్టం, ఎవరికి ప్రాణ నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు



ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంతింటి కల సహకారం



కవ్వగూడలో ఇందిరమ్మ ఇండ్లలో పూజలు, దీపావళి వేడుకలు

ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మంగళ హారతులతో స్వాగతం పలికిన సర్పంచ్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి బాణాసంచ కాల్చిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



తుది శ్వాస వరకు శ్రీ భగవద్రామానుజుల సందేశ వ్యాప్తికే కృషి

శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి

వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రి హరీష్ రావు, మై హోమ్ చైర్మన్ జూపల్లి కృష్ణారావు

యతీంద్ర సప్తతి' పేరుతో జరుగుతున్న స్వామి వారి 70వ జన్మదిన వేడుకలకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు

వేద పండితులకు జీయర్ పురస్కారం, విద్వన్మణి పురస్కారం ప్రదానం

'సహస్ర' పేరుతో శాశ్వత నిధి ఏర్పాటు ప్రకటన



ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంతింటి కల సహకారం

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

కవ్వగూడలో ఇందిరమ్మ ఇండ్లలో పూజలు, దీపావళి వేడుకలు

ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మంగళ హారతులతో స్వాగతం పలికిన సర్పంచ్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి బాణాసంచ కాల్చిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్









రాజేంద్రనగర్, నవంబర్ 09 (ప్రజా జ్యోతి) ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంతింటి కల సహకారం అయ్యిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలు జరుపుకోవాలని ఆదేశాలతో ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కవ్వగూడ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఇందిరమ్మ లబ్ధిదారులు, సర్పంచ్ ఇందిరమ్మ, మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులు, గ్రామ సర్పంచ్ ఇందిరమ్మతో కలిసి ఇందిరమ్మ ఇళ్లలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం వారితో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బాణాసంచా కాల్చి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల బాగోని ప్రభుత్వం అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఏ ఒక్క పేదవారు కూడా ఇల్లులేని వారు ఉండకూడదనే, ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి వారికి సొంతింటి కల నెరవేర్చాలని లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు. ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి దీపావళి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శంషాబాద్ మండలంలో దాదాపు 400కు పైగా ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని వాటిలో 230 ఇండ్లు పూర్తీ అయ్యి గృహప్రవేశాలు కూడా జరిగాయి అన్నారు. ఇంకా నిర్మాణ దశలో ఉన్న ఇండ్లను త్వరలో పూర్తిచేయి ఉంచాలని అధికారులను ఆదేశించారు. మండలంలో ఇంకెవరికైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాదు వారు దరఖాస్తు చేసుకోవాలని వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేవిధంగా అధికారులు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎంపీడీవో మున్ని,కవ్వగూడ సర్పంచ్ ఇందిరమ్మ, మాజీ సర్పంచులు దండు ఇస్తారి, రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్,నాయకులు నీరటీ రాజు,ప్రభు సాగర్,బాలు ముదిరాజ్, మల్చలం లింగం, రాము గౌడ్, నర్సిములు, శివాజీ,దేవేందర్, హౌసింగ్ బోర్డ్ అధికారులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం

టిప్పర్ లారీని వెనకాల నుంచి ఢీకొన్న ఆటో ట్రాలీ

ముగ్గురు మృతి, పదిమందికి గాయాలు, ఇద్దరు పరిస్థితి విషమం

మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలింపు

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రాజేంద్రనగర్ పోలీసులు

శంషాబాద్ నుంచి మొయినాబాద్ వెళ్తుండగా ఘటన









రాజేంద్రనగర్, నవంబర్ 09 (ప్రజా జ్యోతి) పనులు ముగించుకుని ఆటో ట్రాలీ లో 17 మంది కూలీలు శంషాబాద్ వైపు నుండి మొయినాబాద్ వైపు ఔటర్ రింగ్ రోడ్డుపై వెళ్తున్న గా ఒక్కసారిగా అదుపుతప్పి ముందల వెళుతున్న టిప్పర్ లారీని ఆటో ట్రాలీ ఢీకొనడంతో ఆటోలో ఉన్న ముగ్గురు మృతి చెంది, మరో 10 మందికి తీవ్ర గాయాలు అయిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డుపై చోటుచేసుకుంది. రాజేంద్రనగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో మొక్కలు నాటే పనులు ముగించుకుని, కూలీలు ఆటోలో పెద్ద గోల్కొండ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు గుండా మొయినాబాద్ వైపు 17 మంది కూలీలు తిరిగి ఆటో ట్రాలీలో ప్రయాణమయ్యారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు అప్ప జంక్షన్ వద్దకు రాగానే, వేగంగా దూసుకొచ్చిన ఆటో ముందు వెళ్తున్న టిప్పర్ను వెనుక వైపు నుంచి బలంగా ఆటో ట్రాలీ ఢీకొట్టింది.ఈ ప్రమాద సమయంలో ఆటోలో సామర్థ్యానికి మించి ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న సురేజ్ (35), పెంటయ్య (45), లింగరాజు (35) ముగ్గురు కూలీలు తీవ్ర గాయాల పాలు అయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయాల పాలైన సూరజ్, పెంటయ్య, లింగరాజులను చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ ముగ్గురు మృతి చెందారు. మరో ఇద్దరి కూలీల ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. స్వల్ప గాయాలకు గురైన కూలీలను చికిత్స నిమిత్తం పోలీసులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో వేగంగా దూసుకు వెళ్లిన ఆటో టిప్పర్ ను ఢీ కొట్టిందని పోలీసుల ప్రాథమిక విచారణలో తెలిసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

తుది శ్వాస వరకు శ్రీ భగవద్రామానుజుల సందేశ వ్యాప్తికే కృషి

శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి

వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రి హరీష్ రావు, మై హోమ్ చైర్మన్ జూపల్లి కృష్ణారావు

యతీంద్ర సప్తతి' పేరుతో జరుగుతున్న స్వామి వారి 70వ జన్మదిన వేడుకలకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు

వేద పండితులకు జీయర్ పురస్కారం, విద్వన్మణి పురస్కారం ప్రదానం 'సహస్ర' పేరుతో శాశ్వత నిధి ఏర్పాటు ప్రకటన









రాజేంద్రనగర్,నవంబర్ 09 (ప్రజా జ్యోతి) తుది శ్వాస వరకు శ్రీ భగవద్రామానుజుల సందేశ వ్యాప్తికే కృషి చేస్తానని శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్‌లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో ఆదివారం శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి 70వ జన్మదిన వేడుకల మొదటి రోజున వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. వివిధ పీఠాలకు చెందిన పలువురు జీయర్ స్వాములు హాజరవగా, ఐదు రోజుల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రి హరీష్ రావు, మై హోమ్ చైర్మన్ జూపల్లి కృష్ణారావుతోపాటు అనేకమంది ప్రముఖులు పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా శ్రీ చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ తన జీవితం శ్రీ భగవద్రామానుజుల సందేశ వ్యాప్తికే అంకితమని, తుది శ్వాస వరకు దాని బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన పర్యవేక్షణలో పనిచేస్తున్న వివిధ సంస్థలు సమాజంలోని నిర్దిష్టమైన అవసరాలను తీర్చడానికి స్థాపించినవేనని తెలిపారు. ప్రాచీన విజ్ఞాన వ్యవస్థలను పరిరక్షించడానికి, సమాజంలో వైదిక క్రతువులు నిర్వహించగల అర్హులైన వ్యక్తులకు కొరత లేకుండా చూడటానికి వైదిక పాఠశాలలను ప్రారంభించినట్లు చెప్పారు. దృష్టి లోపం ఉన్నవారి కోసం నేత్ర విద్యాలయాలు, గిరిజన విద్యార్థుల కోసం గురుకులాలు, మహిళల్లో ఆరోగ్య అవగాహన కోసం మహిళా ఆరోగ్య వికాస్ వంటి సంస్థలను ప్రారంభించి, నడపగలిగామంటే అందుకు శిష్యులు అందించిన అచంచలమైన సహకారం, ప్రోత్సాహమే కారణమని స్వామి వారు అన్నారు. శిష్యుల నుంచే తనకు శక్తి అంకితభావం లభిస్తాయని, అందుకే తాను యువకుడిలా కనిపిస్తానని చెప్పారు. తన కార్యక్రమాలకు నిరంతరం సేవ, సహకారం అందిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. సహస్ర పేరుతో శాశ్వత నిధి ఏర్పాటు ప్రకటనను ప్రస్తావిస్తూ, తాను స్థాపించిన అన్ని సంస్థలు దీని ద్వారా వచ్చే ఆదాయంతో చాలా కాలం కొనసాగేలా చేయడానికే దీనిని ఏర్పాటు చేస్తున్నామని స్వామి వారు తెలిపారు. భవిష్యత్ తరాలకు కూడా భగవద్రామానుజుల సందేశాన్ని అందించడానికి ఈ నిధి స్థిరమైన ఆర్థిక ఆధారాన్ని కల్పిస్తుందన్నారు. ఈ శాశ్వత నిధి ఏర్పాటుపై ఆసక్తి ఉన్నవారు కనీసం ఒక లక్ష రూపాయలు విరాళంగా ఇవ్వవచ్చని కోరారు. సహస్ర నిధి వివరాలను ఇంకా రూపొందిస్తున్నామని, నిపుణుల సలహాతో లోపాలకు తావులేని నిర్మాణాన్ని తీర్చిదిద్దుతున్నామని, ఆసక్తి నమోదు చేసుకున్నవారికి వాటిని తెలియజేస్తామని చెప్పారు.

"మా భూమి మాకు పట్టా చేసే వరకూ దీక్ష విరమించం"

తేరబి పుణ్యాలు, నిర్మల

ఆకుల కోటయ్య పట్టా చేసేదాకా దీక్ష కొనసాగిస్తాం

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత

దీక్షకు సంపూర్ణ మద్దతునిచ్చిన గ్రామ ప్రజలు

న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని భరోసా

పట్టా చేయకుంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తాం



యాచారం, నవంబర్ 09 (ప్రజాజ్యోతి): ధర్మన్నగూడ గ్రామ నిరుపేద రైతులు తేరటి పుణ్యాలు, నిర్మల తమ కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షకు గ్రామస్తులు సంపూర్ణ మద్దతు పలికారు. దీక్షకు ముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ గత 40 ఏళ్ల క్రితమే డబ్బులు తీసుకుని, అగ్రిమెంట్ రాసి, డాక్యుమెంట్ నెంబర్ 1277/1992తో పట్టా చేస్తానని నమ్మించి ప్రస్తుతం మాట తప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 40 ఏళ్లుగా పట్టా చేస్తానని కాలయాపన చేస్తూ తన కొడుకు ఆకుల శ్రీనివాస్ కు దొంగతనంగా జీపీఏ చేసుకుని భూమిని కబ్జా చేయాలనీ చూస్తున్నారని తెలిపారు. "మా భూమి మాకు పట్టా చేసే వరకూ దీక్ష విరమించబోము" అని బాధితులు అన్నారు. మద్దతుగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ స్వయంగా మా ముందే ఒప్పందం జరిగిందని, ఆ పత్రంలో తాము సంతకాలు చేశామని, ఇప్పుడు మాట తప్పుతున్నారని మండి పడ్డారు. ఆకుల కోటయ్య వెంటనే స్పందించి భాధితులకు పట్టా చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే అందోళన మరింతగా ఉధృతం చేస్తామని, బాధితులకు న్యాయం జరిగేంత వరకూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లలతో సహా బాధిత కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు మండల చిన్న సత్తయ్య, చింతపట్ల రాములు, నాగటి సత్తయ్య,పుప్పాల శాంతి, అనుమాండ్ల జంగయ్య, అనుమాండ్ల శ్రీనివాస్, నాగటి నవీన్, చీమల జంగయ్య, పెద్దోళ్ల నర్సింహా, గౌర శ్రీశైలం, మండల గోపాల్, బుర్రి నరేష్, మండల కృష్ణ, గౌర శ్రీనివాస్, యువజన సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతర కృషిలి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ మండలం కవ్వగూడ గ్రామంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, నవంబర్ 09 (ప్రజా జ్యోతి) తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కవ్వగూడ గ్రామంలో సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కేక్ కట్ చేసి,ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా చేసుకుని, పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని ప్రశంసించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ తెలంగాణను ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని అన్నారు. పేద కుటుంబాలకు సంక్షేమ ఫలాలు అందించడం, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు అండగా నిలవడం, విద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యత కల్పించడం వంటి అంశాల్లో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎంపీడీవో మున్ని,కవ్వగూడ సర్పంచ్ ఇందిరమ్మ, మాజీ సర్పంచులు దండు ఇస్తారి, రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్,నాయకులు నీరటీ రాజు,ప్రభు సాగర్,బాలు ముదిరాజ్,రాము గౌడ్, నర్సిములు, శివాజీ,దేవేందర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్ నవంబర్ 9(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు... దీపావళి పండుగ పర్వదిన సందర్భంగా పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు అదే విధంగా పలు శుభ కార్యక్రమాల్లో, అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలల్లో పాల్గొనాలని పలువు ఆహ్వానించారు..

పిజెఆర్ స్టేడియం యోగా ప్రాంగణంలో సౌకర్యాలు కలిపించండి:

ఎమ్మెల్యే, జోనల్ కమిషనర్ లకు యోగాభ్యాసకుల వినతి

శేరిలింగంపల్లి,నవంబర్ 09 (ప్రజాజ్యోతి): పిజెఆర్ స్టేడియంలోని యోగా ప్రాంగణంలో సౌకర్యాలు కల్పించాలని కోరుతూ పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ, జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్ లకు యోగాభ్యాసకులు సోమవారం వినతి పత్రాలు అందజేశారు.యోగ శిక్షకులు పుట్ట వినయ్ కుమార్ గౌడ్, జగన్నాథంలు అక్కడ ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే, జడ్సీ దృష్టికి తీసుకువచ్చారు.గత 12 సంవత్సరాలుగా పతాంజలి యోగ ప్రోటోకాల్ తో పిజెఆర్ స్టేడియంలో ప్రతిరోజు ఉచిత యోగా తరగతి కొనసాగుతుందని తెలిపారు.ప్రతి నెల జిహెచ్ఎంసి/సిఎంసీకి అభ్యాసకులందరూ విధిగా అద్దె చెల్లిస్తున్నామని అన్నారు.అయితే అందుకు తగిన సౌకర్యాలు లేవని ముఖ్యంగా వర్షాకాలం, చలికాలంలో తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశాను. కావున యోగా ప్రాంగణానికి పై కప్పు నిర్మించాలని, పాములు రాకుండా రక్షణగా చుట్టూ 3 ఫీట్ల ప్రహరీ నిర్మించాలని,అదేవిధంగా యోగా మ్యాట్లు, సౌండ్ సిస్టం,






ఇతరత్రా విలువైన పరికరాలను భద్రపరుచుకోవడానికి రెండు గదులను సైతం నిర్మించి ఇవ్వాలని, షెడ్డు చుట్టూ ఎండ వెలుతురు గాలి ప్రసరించేలా జాలి(మెష్) ఏర్పాటు చేసి ఇవ్వాలని కోరారు.స్టేడియంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో వెంటనే యోగా ప్రాంగణంలోనూ సౌకర్యాలు కల్పించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ 11వ తేదీన జోనల్ కమిషనర్ తో సహా సంబంధిత అధికారులతో కలిసి పీజేఆర్ స్టేడియం సందర్శిస్తానని, యోగ అభ్యాసకుల సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యోగాభ్యాసకులు వారిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో చందానగర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి,యోగాభ్యాసకులు అప్పలనాయుడు, శ్రీనివాసరావు, మహిపాల్ రెడ్డి, పద్మ, సింహాచలం, సురేష్, శంకర్ పటేల్, వెంకటేశ్వరరావు, జ్ఞానేశ్వర్, బాల నాగరాజు, వెంకట్, మంజుల,రేవతి,రమ్య, లీలావతి, చైత్ర తదితరులు పాల్గొన్నారు.

ధీరేంద్ర శాస్త్రి సంగీత్ రాగి లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి


అఖిల భారత యాదవ మహాసభ డిమాండ్

శేరిలింగంపల్లి,నవంబర్ 09 (ప్రజాజ్యోతి): సంగీత్ రాగి చేసిన కులవివక్ష వ్యాఖ్యలను, ధీరేంద్ర శాస్త్రి శ్రీకృష్ణ భగవానుడిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన అఖిల భారత యాదవ మహాసభ,రాగిపై దేశవ్యాప్తంగా చట్టపరమైన చర్యలకు మహాసభ నిర్ణయం బాగేశ్వర్.ధామ్ ధీరేంద్ర శాస్త్రి ప్రవచనాలను బహిష్కరించాలని యాదవ సమాజానికి పిలుపు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభిప్రాయాలకు మద్దతుగా టెలివిజన్ చర్చల్లో పాల్గొనే సంగీత్ రాగి,ఇటీవల ఒక టెలివిజన్ చర్చా కార్యక్రమంలో యాదవ సమాజాన్ని ఉద్దేశించి చేసిన కులవివక్షపూరిత, అవమానకర వ్యాఖ్యలను అఖిల భారత యాదవ మహాసభ తీవ్రంగా ఖండించింది. శనివారం గూగుల్ మీట్ వేదికగా దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయ కార్యవర్గ సమావేశంలో ఢిల్లీ, హర్యానా, తెలంగాణ, గుజరాత్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, అస్సాం, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్,బీహార్, తమిళనాడు,పంజాబ్, జార్ఖండ్ తదితర రాష్ట్రాలకు చెందిన పదాధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో సంగీత్ రాగిపై దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, నగరాల్లో క్రిమినల్ పరువు నష్టం కేసులతో పాటు ఇతర చట్టపరమైన చర్యలు చేపట్టాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది.అదేవిధంగా ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని రాజకీయ శాస్త్ర విభాగంలో అధ్యాపకుడిగా కొనసాగుతున్న సంగీత్ రాగిని తక్షణమే విధుల



నుంచి తొలగించాలని,రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్), భారతీయ జనతా పార్టీ (బీజేపీ)తో ఆయనకు ఉన్న అన్ని సంబంధాలను తెంచుకోవాలని మహాసభ డిమాండ్ చేసింది. ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఢిల్లీ తదితర కీలక రాష్ట్రాల్లో ఎన్నికల విజయాలు సాధించడంలో, ప్రభుత్వాల ఏర్పాటులో యాదవ సమాజం అందించిన మద్దతు, ఓట్ల పాత్ర ఎంతో కీలకమని మహాసభ ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకత్వానికి గుర్తుచేసింది.

ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆనంద్ ప్రకాష్ మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్ర శాఖలు, మహాసభ పదాధికారులు, సభ్యులు సంగీత్ రాగిపై పరువు నష్టం కేసులు దాఖలు చేయడానికి చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చారు.టెలివిజన్ చర్చా కార్యక్రమంలో సంగీత్ రాగి ఉద్దేశపూర్వకంగా,పదేపదే యాదవ సమాజాన్ని కించపరిచే విధంగా,ఆమోదయోగ్యం కాని భాషను ఉపయోగించి తీవ్రమైన తప్పిదానికి పాల్పడ్డారు. యాదవ సమాజం ఇటువంటి అవమానాలను ఏమాత్రం సహించదు.



ఆయన చేసిన వ్యాఖ్యలకు బాధ్యత వహించేలా చేయడానికి అవసరమైన అన్ని చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని ఆనంద్ ప్రకాష్ స్పష్టం చేశారు.అదేవిధంగా, బాగేశ్వర్ ధామ్ ప్రభుత్వంగా పిలవబడే ధీరేంద్ర శాస్త్రి ఇటీవల ఒక ధార్మిక సభలో శ్రీకృష్ణ భగవానుడిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను కూడా అఖిల భారతవర్షీయ యాదవ మహాసభ తీవ్రంగా ఖండించింది.ఈ వ్యాఖ్యలకు నిరసనగా ధీరేంద్ర శాస్త్రిని యాదవ సమాజం సామాజికంగా బహిష్కరించాలని, ఆయన నిర్వహించే ధార్మిక ప్రవచనాలు, కార్యక్రమాలకు హాజరుకాకూడదని యాదవ సమాజాన్ని సమీకరించి చైతన్యపరచాలని జాతీయ పదాధికారులు నిర్ణయం తీసుకున్నట్లు అఖిల భారత యాదవ మహాసభ (ఏఐవైఎంఎస్) జాతీయ ప్రధాన కార్యదర్శి ఆనంద్ ప్రకాష్ తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాల్లో సొంతింటి సంతోషం..

'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకల్లో సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం గౌడ్

అబ్దుల్లాపూర్ మెట్/ నవంబర్ 09 (ప్రజాజ్యోతి) పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి తెలంగాణ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అబ్దుల్లాపూర్‌మెట్ మండల సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం గౌడ్ అన్నారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేస్తూ, వారి జీవితాల్లో ఆనందాన్ని నింపుతున్న సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు దీపావళి పండుగను పురస్కరించుకుని అబ్దుల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నూతన నివాసాలకు వెళ్లి వారితో కలిసి దీపాలు వెలిగించి పండుగ సంబరాల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో సొంత ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో భరోసానిస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారంతో పేదలు తమ సొంతింటి కలను నిజం



చేసుకుంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. కేవలం ఇళ్ల పథకమే కాకుండా ప్రజల అవసరాలు, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా ప్రజాప్రతినిధిగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పేదల ముఖాల్లో చిరునవ్వులు చూడటమే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అసలైన లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలు నిర్వహించడం ద్వారా లబ్ధిదారుల కుటుంబాల్లో పండుగ ఆనందం మరింత రెట్టింపైందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గడ్డమీది దశరథ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, మాచగొని మహేందర్ ముదిరాజ్, బండి సునీత ఉపేందర్ గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి తుల్జా ప్రసాద్, బిల్ కలెక్టర్ సురేందర్ పాల్, గ్రామ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో వెలుగులు నింపిన దీపావళి సంబరాలు

పేదల సొంతింటి కల సాకారం చేస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం

లబ్ధిదారుల ఆనందంలో భాగస్వాములైన ప్రజాప్రతినిధులు

అబ్దుల్లాపూర్ మెట్/ నవంబర్ 09 (ప్రజా జ్యోతి): పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని అనాజ్‌పూర్ గ్రామ సర్పంచ్ రాచపాక నవనీత మహేష్ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో సొంతింటి కల నెరవేరడంతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకుని అనాజ్‌పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లలో నిర్వహించిన దీపావళి వేడుకల్లో సర్పంచ్ రాచపాక నవనీత మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లలో దీపాలు వెలిగించి, వారితో కలిసి పండుగ సంబరాల్లో పాలుపంచుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతోమంది జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందన్నారు. సొంత ఇల్లు అనేది ప్రతి పేదవాడి చిరకాల స్వప్నమని, ఆ కలను ప్రభుత్వం నిజం చేస్తుండటంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలు జరుపుకోవడం మరింత ప్రత్యేకమని,



పేద కుటుంబాల ముఖాల్లో చిరునవ్వులు చూడటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జగదీశ్వర్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శి, గ్రామ పెద్దలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సోమవారం ప్రజావాణి లో కమిషనర్ జి సృజన ఐఏఎస్

ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను స్వీకరించిన కమిషనర్





శేరిలింగంపల్లి,నవంబర్ 09 (ప్రజాజ్యోతి): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కార్పొరేషన్ కమిషనర్‌తో పాటు వివిధ శాఖల అధిపతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలు మరియు ఫిర్యాదులను స్వయంగా ఆలకించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 26 ఫిర్యాదులు అందాయి. వాటి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

టౌన్ ప్లానింగ్: 18, ఇంజినీరింగ్: 4,రెవెన్యూ: 2

లేక్స్ (చెరువుల విభాగం): 1, ట్రేడ్ లైసెన్స్: 1

ప్రతి ఫిర్యాదుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య, ట్రాకింగ్ లింక్ కేటాయించి నమోదు చేశారు.తద్వారా పారదర్శకతను పెంపొందించడంతో పాటు, తమ ఫిర్యాదుల పరిష్కార స్థితిని ప్రజలు స్వయంగా తెలుసుకునే అవకాశం కల్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ సంబంధిత శాఖల అధిపతులు ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టి, నిర్దిష్ట గడువులోగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజల నుంచి అందే ఫిర్యాదులకు అన్ని శాఖలు అత్యంత ప్రాధాన్యతనిస్తూ,సత్వర పరిష్కారం అందించడంతో పాటు మెరుగైన పౌర సేవలను అందించాలని కమిషనర్ స్పష్టం చేశారు.

దీపావళి పర్వదిన వేళ బిఆర్ఎస్ ఎల్పీ విప్,

ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు, అభిమానులు, ప్రజలు



కుత్బుల్లాపూర్ నవంబర్ 9(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు, బిఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ.వివేకానంద్ పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ ....దీపావళి పండుగ వెలుగులు కాంతులను విరజిమ్మడమే కాదు...ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నింపాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.

మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కొలన్ హన్మంత్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి



కుత్బుల్లాపూర్ నవంబర్ 9(ప్రజా జ్యోతి) దీపావళి పండుగ సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు నిజాంపేట్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

దీపాల కాంతుల జిలుగులు వెలగాలి....ప్రజల జీవితాల్లో నుంచి వెలుగులు నిండాలి... చీకట్లు తొలగాలి

దీపావళి పర్వదిన వేళ బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు, అభిమానులు, ప్రజలు



కుత్బుల్లాపూర్ నవంబర్ 9(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు, బిఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ.వివేకానంద్ పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ దీపావళి పండుగ వెలుగులు కాంతులను విరజిమ్మడమే కాదు...ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నింపాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.

11న విద్యావేత్తలకు 'మౌలానా ఆజాద్ ఎక్సలెన్స్ అవార్డులు-26'





హైదరాబాద్, నవంబర్ 09 (ప్రజా జ్యోతి) : జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణకు చెందిన ఇద్దరు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ షేక్ యాసర్ ఐమన్, మిత్ర జూన్ బునియన్‌లకు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఎక్సలెన్స్ అవార్డ్-2026 ప్రదానం చేయనున్నారు. ఈ మేరకు తెలంగాణ మేధావుల పురం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, కార్యదర్శి డాక్టర్ మొహమ్మద్ అక్తర్ అలీ సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. లెర్నర్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ షేక్ యాసర్ ఐమాన్, గాంధీనగర్‌లోని సెయింట్ పాల్స్ హైస్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మిత్ర జూన్ బునియాన్ గత 25 సంవత్సరాలుగా విద్యారంగంలో విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. వారి సేవలను గుర్తించి ఈ అవార్డులకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. నవంబర్ 11న ఉదయం 11 గంటలకు మాసాబ్ ట్యాంక్‌లోని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యదర్శి కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేయనున్నారు.

నర్కూడ ఇందిరమ్మ కాలనీలో విద్యుత్ సౌకర్యం కోసం వినతి

రాజేంద్రనగర్, నవంబర్ 09 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ గ్రామ ఇందిరమ్మ 60 చదరపు గజాల లబ్ధిదారులు కాలనీలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్, సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ కు వినతి పత్రం అందజేశారు. కాలనీలో ఇల్లు కట్టుకున్న వారు , కడుతున్నవారు, కట్టాలనుకునే వారికి విద్యుత్ సౌకర్యం , మంచినీటి సౌకర్యం లేకపోవడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. కాలనీలో నెల రోజుల క్రితం బోరు వేసినప్పటికీ విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల అందుబాటులోకి రాలేదని తెలిపారు. సర్పంచ్, అధికారులు స్పందించి వెంటనే అక్కడ ఒక ట్రాన్స్ఫార్మర్ , స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించాలని వారిని కోరారు. దీనికి స్పందించిన సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తొంట గౌతమిఅశోక్, బి . దేవేందర్, పర్వతం జగన్, కర్తాల్ శ్రీనివాస్ యాదవ్, గుండాల విష్ణు, కుమ్మరి మహేష్ బాబు, కొండ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



అల్వాల్‌లో శాంతి శ్రీనివాసరెడ్డి నివాసంలో వైభవంగా దీపావళి వేడుకలు.. ప్రజలకు పండుగ శుభాకాంక్షలు



అల్వాల్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి) దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని అల్వాల్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి తన నివాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో పండుగ వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆమె అల్వాల్ ప్రాంత ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు కాల్చి దీపావళి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆశలు, ఆనందం, శాంతి, సౌభాగ్యాలను తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.ఈ వేడుకలతో ఆమె నివాసంలో పండుగ వాతావరణం నెలకొంది.

జనప్రియ ఆర్‌యూబీ వద్ద రెండో వంతెన ప్రారంభం

రూ.6.60 కోట్ల కేంద్ర నిధులతో నిర్మాణం.. ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం



అల్వాల్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి) అల్వాల్‌లోని జనప్రియ రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్ యు బి) సమీపంలో లెవల్ క్రాసింగ్ నంబర్ 739 వద్ద నిర్మించిన రెండో వంతెనను అధికారికంగా ప్రారంభించారు. రూ.6.60 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో ఈ వంతెన నిర్మాణం పూర్తయింది. ప్రధాని నరేంద్ర మోదీ, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో నిధులు మంజూరైనట్లు బీజేపీ నాయకులు తెలిపారు. ఈ వంతెన అందుబాటులోకి రావడంతో జనప్రియ ప్రాంతంతో పాటు పరిసర కాలనీల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటమే కాకుండా, ట్రాఫిక్ రద్దీ సమస్య కూడా గణనీయంగా తగ్గనుంది.అల్వాల్ సర్కిల్ బీజేపీ ఆధ్వర్యంలో నాయకత్వ బాధ్యతలతో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల మాణిక్యరెడ్డి, శ్రీనివాస్ వర్మ, మాధవ కృష్ణారెడ్డి, దండుగుల వెంకటేష్, గోపీ, మల్లికార్జున్ గౌడ్‌తో పాటు వివిధ డివిజన్ల అధ్యక్షులు అజయ్ రెడ్డి, కార్తీక్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, విజయ్ మండ, అనిల్ కుమార్, కార్తీక్ కుమార్, తూప్రాన్ లక్ష్మణ్, వినయ్ శంకర్, మొయ్య సుజాత, పద్మిని, ఉదయ్ ప్రకాష్, రాజిరెడ్డి, ఉష, రామ్ మోహన్ గౌడ్, మల్లికార్జున్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.జనప్రియ కాలనీ, సాయినగర్ కాలనీలకు చెందిన పలువురు స్థానిక ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వంతెన ప్రారంభోత్సవాన్ని స్వాగతించారు. ఈ వంతెన నిర్మాణం పూర్తికావడంతో స్థానికంగా రాకపోకలకు మరింత సౌలభ్యం కలగనుందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించొద్దు

ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలి

జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



శేరిలింగంపల్లి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులపై అధికారులు తక్షణమే స్పందించాలని, పరిష్కారంలో జాప్యం చేయకుండా బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 26 ఫిర్యాదులు అందగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 19, ఇతర శాఖలకు సంబంధించి 7 దరఖాస్తులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు డాక్టర్ కె. కిరణ్మయి,చంద్ర రెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మధుయాష్కి గౌడ్‌ను కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన నేలపాటి రామారావు



ఎల్బీనగర్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి) దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ పార్లమెంట్ సభ్యులు, ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ ఏఐపిసి చైర్మన్, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మధుయాష్కి గౌడ్‌ను హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు మర్యాదపూర్వకంగా కలిశారు. తన మిత్రుడు యూవీఎన్ బాబుతో కలిసి ఆయనను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ పండుగ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ షేక్ యాసర్ ఐమాన్ మరియు మిత్ర జాన్ బునియన్ కు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఎక్సెన్స్ అవార్డు 2026 కు ఎంపిక.





హైద్రాబాద్, నవంబర్ 9 (ప్రజా జ్యోతి): భారతరత్న ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి మరియు జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ నుండి విద్యారంగంలో అపారమైన కృషి చేస్తున్న లెర్నర్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ షేక్ యాసర్ ఐమాన్ మరియు సెయింట్ పాల్ హై స్కూల్ గాంధీనగర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మిత్ర జాన్ బునియన్ కు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఎక్సెన్స్ అవార్డు 2026 ను ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల పురం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ కార్యదర్శి డాక్టర్ మొహమ్మద్ అక్తర్ అలీ నేలుక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈనెల నవంబర్ 11 తేదీన ఉదయం 11 గంటలకు మాసాబ్ ట్యాంక్ లోని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యదర్శి కార్యాలయంలో కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ చేతుల మీదుగా ఈ అవార్డును శాలువా, పూలమాల, జ్ఞాపకతో సన్మానించి అవార్డు ప్రధాన చేస్తారని తెలిపారు గత 25 సంవత్సరాలుగా విద్యారంగంలో విద్యార్థుల సంక్షేమ అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడుతున్నందుకు ఈ అవార్డుకు ఎంపిక చేసామని తెలిపారు.

సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న శాసనసభ్యులు సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, నవంబర్ 9: (ప్రజా జ్యోతి) సదర్ ఉత్సవాలను పురస్కరించుకుని చంపాపేట డివిజన్ పరిధిలోని మాధవ్ నగర్ కాలనీలో నిర్వహించిన సదర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి కొత్తపేట గ్రామంలో నిర్వహించిన సదర్ ఉత్సవాల్లో పాల్గొని సందడి చేశారు. యాదవ సోదరులు నిర్వహించిన సదర్ వేడుకలను తిలకించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

అన్నదానం మహాదానం.. సేవాభావానికి నిదర్శనం

అన్నదాన కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి

యువ నాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్



బోయిన్‌పల్లి, నవంబర్ 9.(ప్రజా జ్యోతి): అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని, సేవాభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని యువ నాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ అన్నారు. బోయిన్‌పల్లిలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ తనయుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం గొప్ప పుణ్యకార్యమని, సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ప్రజలకు అన్నదానం చేస్తూ సేవా స్ఫూర్తిని చాటుతున్న ఆర్యవైశ్య సంఘం సభ్యుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దండుగుల యాదగిరి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గందే గౌరీ శంకర్ గుప్తా, కార్యదర్శి తట్టిపల్లి శ్యాంసుందర్ గుప్తా, కోశాధికారి బొమ్మ శ్రీనివాస్ గుప్తా, వాసవి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల అశోక్ గుప్తా, కార్యదర్శి కందూరి నాగిశెట్టి గుప్తా, కోశాధికారి గందే రామకృష్ణ గుప్తా, మహిళా సంఘం అధ్యక్షురాలు పబ్బ నాగరాణి, వ్యవస్థాపక అధ్యక్షురాలు గందే ఉమాదేవి, కోశాధికారి ముఖం వాణి, ప్రాజెక్ట్ చైర్మన్ ఎలకంటి సత్యమూర్తి, వైస్ చైర్మన్ ఎలకంటి పూర్ణచందర్, వల్లబ్ సార్, హరిబాబు, మురారి శెట్టి శేఖర్, పత్తి సతీష్, బచ్చు సతీష్, బొమ్మ నవీన్, కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ వార్డు అధ్యక్షులు

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు



సికింద్రాబాద్, నవంబర్ 9.(ప్రజా జ్యోతి): దీపావళి పండుగను పురస్కరించుకుని సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు వార్డు అధ్యక్షులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆనందాలు నింపాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం ద్వారా తమ అభిమానాన్ని, ఆప్యాయతను చాటుకున్నారు.

మధుయాష్కి గౌడ్‌ను వివాహానికి ఆహ్వానించిన వైఎస్ షర్మిల



ఎల్బీనగర్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి) ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన కుమార్తె వివాహానికి హాజరుకావాలని ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు సోమవారం బంజారాహిల్స్‌లోని మధుయాష్కి గౌడ్ నివాసానికి వెళ్లిన షర్మిల వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా తన నివాసానికి వచ్చిన షర్మిలకు మధుయాష్కి గౌడ్ ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని మధుయాష్కి గౌడ్ గుర్తుచేసుకున్నారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీని స్థాపించి, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా సుమారు 3,500 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించిన షర్మిల, తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో పోషించిన పాత్రను ఆయన అభినందించారు. గాంధీ కుటుంబంతో వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఉన్న అనుబంధాన్ని ప్రస్తావిస్తూ, షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరి ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఏపీలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్ఠం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఇరువురు చర్చించారు.

డీజీపీ సీవీ ఆనంద్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీగణేష్



బోయిన్ పల్లి, నవంబర్ 9 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌ను సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజీపీకి దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు నింపాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆకాంక్షించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా అభినందించారు.

మంత్రి ప్రకటనకు స్వాగతిస్తున్నాం..

జీవో రద్దుపై అధికారిక ప్రకటన చేయాలి!

జీవో 641 రద్దయ్యే వరకు ప్రజా ఉద్యమం ఆగదు

హామీలతో సరిపెట్టొద్దు.. రద్దు తేదీని ప్రకటించాలి

సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జేఏసీ స్పష్టీకరణ

నందిగామ, నవంబర్ 09(ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం సిద్దాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయబోమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామని, అయితే మాటలకే పరిమితం కాకుండా జీవో 641 రద్దుపై ప్రభుత్వం అధికారిక ప్రకటన చేయాలని సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (ఎస్‌డీవీపీజేఏసీ) నాయకులు డిమాండ్ చేశారు. జీవో రద్దయ్యే వరకు ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తామని జేఏసీ చైర్మన్ రాంబల్ నాయక్, కన్వీనర్ పినపాక ప్రభాకర్, కోఆర్డినేటర్ తిరుమలయ్య స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిద్దాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తూ ప్రజలు సాగిస్తున్న నిరంతర పోరాటం కారణంగానే మంత్రి బహిరంగ సభలో డంపింగ్ యార్డు రాదని ప్రకటించాల్సి వచ్చిందన్నారు. ఇది ప్రజా ఉద్యమం సాధించిన నైతిక విజయమని పేర్కొన్నారు. అయితే కేవలం హామీలతో ప్రజలు సంతృప్తి చెందే పరిస్థితి లేదని, గతంలోనూ డంపింగ్ యార్డు రానివ్వబోమని చెప్పిన కొద్ది రోజులకే జీవో విడుదలైన విషయాన్ని మరువరాదని గుర్తు చేశారు. గతంలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ విషయంలోనూ ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రాజెక్టు ప్రారంభిస్తామని హామీ ఇచ్చినా, మూడేళ్లుగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని వారు విమర్శించారు. రోజుకో ప్రకటనతో ప్రజలను నమ్మించే రోజులు పోయాయని, ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలంటే జీవో 641ను ఎప్పుడు రద్దు చేస్తారో స్పష్టమైన గడువుతో అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే ప్రజల దీక్షా శిబిరం వద్దకు వచ్చి నెల లేదా రెండు నెలల్లో జీవో రద్దు చేయిస్తామని స్పష్టమైన హామీ ఇస్తే, జేఏసీగా చర్చించి ఆందోళనను తాత్కాలికంగా వాయిదా



వేసుకునే అంశాన్ని పరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అలా కాకుండా డంపింగ్ యార్డు రాదంటూ ప్రకటనలు చేయడం రాజకీయ క్రీడగా మారుతుందని, ప్రజలను మరోసారి మోసం చేసినట్లవుతుందని హెచ్చరించారు. జీవో అధికారికంగా రద్దయ్యే వరకు పోరాటం ఆగదని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సలహాదారులు అబ్దుల్ రబ్ జామి, చైర్మన్ రాంబల్ నాయక్, కన్వీనర్ పినపాక ప్రభాకర్, కోఆర్డినేటర్ తిరుమలయ్య, కో-కన్వీనర్లు అర్జునప్ప, రవీంద్రనాథ్, నాయకులు పసుపుల ప్రశాంత్, రాజేందర్ రెడ్డి, శ్రీధరాచారి తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

గ్రామ సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్

అబ్దుల్లాపూర్ మెట్టు/ నవంబర్ 09 (ప్రజాజ్యోతి) రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని చిన్న రావిరాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నూతనంగా నిర్మించుకున్న ఇళ్లలో లబ్ధిదారులు దీపావళి పండుగ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్, ఉప సర్పంచ్ సద్దిపల్లి శిరీష శంకర్ రెడ్డి, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సునీతతో కలిసి లబ్ధిదారుల ఇళ్లలో నిర్వహించిన దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్ మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను నిజం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ఈ పథకం ఎంతో భరోసానిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో లబ్ధిదారులు సొంతింటిని నిర్మించుకొని పండుగను తమ ఇంట్లోనే కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. పేదల సంక్షేమం, ఆత్మగౌరవంతో కూడిన జీవనం, ప్రతి కుటుంబానికి సురక్షితమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి పేద కుటుంబంలో ఇలాంటి ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సద్దిపల్లి శిరీష



శంకర్ రెడ్డి, వార్డు సభ్యులు నారెడ్డి రిషితా సతీష్ రెడ్డి, అబ్బవతి బాలయ్య, రాపోలు మల్లేష్, బండారి సత్యనారాయణ, చెరుకు భాగ్యలక్ష్మి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జంగం బాల్ రెడ్డి, కొమురవెల్లి రేణుక, గండికోట శారద, గ్రామ పంచాయతీ కార్యదర్శి సునీత తదితరులు పాల్గొన్నారు.

మైలార్దేవ్‌పల్లి,కాటేదాన్ భారీ అగ్నిప్రమాదం

మైలార్దేవుపల్లి లోని ప్లాస్టిక్ గోడౌన్ లో, కాటేదాన్ లోని ఫ్లైవుడ్ కంపెనీలో చెలరేగిన మంటలు

భారీగా ఎగిసిపడ్డ మంటలు, దట్టమైన పొగతో పరుగులు తీసిన స్థానికులు

రెండు అగ్ని ప్రమాదాలలో 10 ఫైరింజన్లతో మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది

లక్షల్లో ఆస్తి నష్టం, ఎవరికి ప్రాణ నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు









రాజేంద్రనగర్, నవంబర్ 09 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్ ప్రాంతాల్లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మైలార్‌దేవ్‌పల్లిలోని ప్లాస్టిక్ స్క్రాప్ గోడౌన్‌లో, కాటేదాన్‌లోని ఫ్లైవుడ్ కంపెనీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు భారీగా ఎగిసిపడటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగతో నిండిపోయింది. స్క్రాప్ గోడౌన్‌లో మంటలు చెలరేగిన కొద్దిసేపటికే పక్కనే ఉన్న ఫ్లైవుడ్ షాపులకు మంటలు వేగంగా వ్యాపించాయి. ఫ్లైవుడ్, కలప సామాగ్రి ఉండటంతో మంటలు మరింత ఉధృతంగా మారాయి. దీంతో వ్యాపారులు, స్థానికులు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 10 ఫైర్ ఇంజన్లతో అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని దాదాపు నాలుగు గంటలగా శ్రమించి మంటలను అదుపు చేశారు. మంటలు మరిన్ని షాపులకు వ్యాపించకుండా అడ్డుకున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ రెండు అగ్ని ప్రమాదాలలో లక్షల్లో ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. అదృష్టవశాత్తు ఎవరికీ ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు.

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఘనంగా సదర్ వేడుకలు

ప్రేమవతిపేట, శివరాంపల్లి, కోకాపేటలో యాదవ సోదరుల ఆధ్వర్యంలో ఉత్సవాలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

సదర్ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా

---బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి







రాజేంద్రనగర్, నవంబర్ 09 (ప్రజా జ్యోతి) సదర్ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని ప్రేమవతిపేట, శివరాంపల్లి, కోకాపేట ప్రాంతాల్లో యాదవ సోదరుల ఆధ్వర్యంలో సదర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన సదర్ పండుగను యాదవ బంధువులు అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు.

ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి ప్రాంతంలో దున్నలను అందంగా అలంకరించి, డప్పు చప్పుళ్లు, కోలాహలం నడుమ యాదవ సోదరులు సదర్ ఉత్సవాలను నిర్వహించారు. యువత పెద్ద ఎత్తున పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సదర్ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. యాదవ సోదరుల ఐక్యత, ఆత్మగౌరవం, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే గొప్ప వేడుక సదర్ అన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని కాపాడుకుంటూ ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది అన్నారు. యాదవ సోదరులందరికీ సదర్ శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో యాదవ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, బీజేపీ కార్యకర్తలు, కాలనీ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు

లబ్ధిదారుల ఇళ్లలో దీపావళి వేడుకలు.. సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్టు/ నవంబర్ 09(ప్రజాజ్యోతి) పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేద కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపుతోందని గ్రామ సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నూతనంగా ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల గృహాల్లో దీపావళి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. సొంత ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబం చిరకాల స్వప్నమని, ఆ కలను నిజం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. సొంతింటిని నిర్మించుకుని తమ కుటుంబాలతో సంతోషంగా దీపావళి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులుగా కృషి చేస్తామని తెలిపారు. నూతన గృహాల్లో దీపాలు వెలిగించి పండుగ జరుపుకోవడం ప్రతి కుటుంబంలో ఆనందాన్ని నింపిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి, ఎంపీఓ షఫీ ఉల్లా ఖాన్ హాజరై లబ్ధిదారులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్గం నరసింహ యాదవ్, వార్డు సభ్యులు జక్కుల శివకుమార్, జక్కుల ఝాన్సీ, ఆంజనేయులు, వర్ధం లావణ్య, హనుమంతు, జక్కుల పరమేష్, పంది మురళీకృష్ణ, కొండ రమేష్, కొలను హరిణి, మహేందర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు


శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు..



కొత్తూరు నవంబర్ 09 (ప్రజా జ్యోతి) తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నందిగామ మండలంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొని ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు, సుదీర్ఘ జీవితాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రగతి, సమ్మిళిత వృద్ధి దిశగా ముందుకు సాగుతున్న తరుణంలో రాష్ట్ర అభివృద్ధికి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాలు

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో వేడుకలు



ప్రజాజ్యోతి, ఆమనగల్లు::-ఆమనగల్లు: మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల మధ్య దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని లబ్ధిదారులతో కలిసి పండుగ వేడుకల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరుతున్న పేద కుటుంబాల్లో పండుగ వెలుగులు నిండడం సంతోషకరమన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేసి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపేందుకు కృషి చేస్తోందని తెలిపారు. దీపావళి పండుగ ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి, నాయకులు యాట నర్సింహా, పీఏసీఎస్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ మండలం ముచ్చింతల్ లో రెండవ రోజు యతీంద్ర సప్తతి వేడుకలు

దృష్టి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రపంచంలోనే మొట్టమొదటి న్యాయ కళాశాలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించనున్న చిన్న జీయర్ స్వామి

తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి









రాజేంద్రనగర్, నవంబర్ 09 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో యతీంద్ర సప్తతి వేడుకలలో రెండో రోజు భారతదేశం నుంచి, ప్రపంచంలోని ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ జీయర్ సంస్థలు తమ సేవలను శ్రీస్వామి వారికి వివరించారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ దృష్టి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక న్యాయ కళాశాల దరఖాస్తును ఆమోదించిందని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి సోమవారం ముచ్చింతల్లో శ్రీచిన్న జీయర్ స్వామి వారి 70వ తిరునక్షత్ర మహోత్సవాలు 'యతీంద్ర సప్తతి'లో భాగంగా జరిగిన సభలో ఆయన ఈ ప్రకటన చేశారు.ప్రపంచంలోనే ఇలాంటి కళాశాల ఇదే మొదటిదని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇది కార్యకలాపాలు ప్రారంభించడం ప్రారంభించండి అన్నారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులు స్క్రైబ్ సహాయం లేకుండా పరీక్షలు రాసేందుకు అనుమతించబడతారు, ప్రపంచంలోనే మొట్టమొదటి విద్యా సంస్థలుగా నేత్ర విద్యాలయ, డిగ్రీ కళాశాలలు ఇప్పటికే గుర్తింపు పొందాయని ఆయన పేర్కొన్నారు. శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ భారతదేశంలో, విదేశాల్లో భగవద్రామానుజుల సందేశాన్ని వ్యాప్తి చేస్తున్నందుకు అన్ని సంస్థలను స్వామి వారు అభినందించారు. తనకు లభిస్తున్న గుర్తింపునకు స్వచ్ఛంద సేవకులు, దాతల కృషి, అంకితభావమే కారణమని అన్నారు. తనను ఆచార్యులైన పెద్ద జీయర్ స్వామి ఒక సాధనంగా అభివర్ణిస్తూ, వేలాది మంది భక్తుల కృషితో అది ముందుకు సాగుతోందని చెప్పారు.

దీపావళి టపాసులే నిప్పు పెట్టాయా?

చేవెళ్ల ఎమ్మార్వో కార్యాలయం పక్కనే పాత పట్వారీ కార్యాలయంలో అగ్నిప్రమాదం

మంటల్లో కాలిన పాత దరఖాస్తులు, వస్తువులు.. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు





చేవెళ్ల నవంబర్ 09(ప్రజా జ్యోతి): దీపావళి వేడుకల వేళ చేవెళ్ల ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఎమ్మార్వో కార్యాలయం పక్కనే ఉన్న పాత పట్వారీ కార్యాలయంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ప్రస్తుతం స్టోరేజ్‌గా వినియోగిస్తున్న ఈ భవనంలో మంటలు వ్యాపించడంతో అందులో భద్రపరిచిన పాత దరఖాస్తులు, ఇతర వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. నిన్న దీపావళి సందర్భంగా కార్యాలయం పక్కనే కొందరు టపాసులు పేల్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో నిప్పురవ్వలు కిటికీలో నుంచి లోపలికి వెళ్లి మంటలు చెలరేగి ఉండవచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు. అయితే అగ్నిప్రమాదానికి అసలు కారణం తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.

రికార్డులు లేవంటున్న ఎమ్మార్వో

అగ్నిప్రమాదంపై ఎమ్మార్వోను వివరణ కోరగా.. పాత పట్వారీ కార్యాలయంలో కేవలం కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన పాత దరఖాస్తులు, ఎన్నికల గైడెన్స్‌కు సంబంధించిన పత్రాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. కీలకమైన రికార్డులేవీ అక్కడ లేవని స్పష్టం చేశారు. ప్రమాదంలో కాలిపోయిన పత్రాలు, వస్తువులపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ కి దీపావళి పర్వదిన శుభాకాంక్షల వెల్లువ



శేరిలింగంపల్లి డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,నవంబర్ 09 (ప్రజాజ్యోతి): దీపావళి పండుగ సందర్భంగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలియచేసిన శేరిలింగంపల్లి డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,రాజు నాయక్, నాయకులు,కార్యకర్తలు తదితరులు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు,తాజా మాజీ కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు,నాయకులకు,కార్యకర్తలకు,,పాత్రికేయ మిత్రులకు, అభిమానులకు, శ్రేయబిలాషులకు దీపావళి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు అని పిఎసి చైర్మన్ గాంధీ తెలిపారు.అదేవిదంగా భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు.వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత,వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి అని.జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినపుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెపుతోంది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.దీప మాలికల శోభతో వెలుగొందే గృహాంగణాలు, ఆనంద కోలాహలంతో వెల్లివిరిసే ఆబాల గోపాలం,నూతన వస్త్రాల రెపరెపలు, పిండివంటల ఘుమఘుమలు, బాణసంచా చప్పుళ్ళు, ఈ దివ్య దీపావళి సోయగాలు,ఈ పండుగ ప్రతియేటా ఆశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది. దీపాల పండుగకు ముందు రోజు ఆశ్వయుజ బహుళ చతుర్దశి.అందుకే నరక చతుర్దశి పండుగను జరుపుకుంటారు.అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు,పిల్లలు టపాకాయలు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ప్రమాదాలు జరిగే అవకాశం వుంది అని కావున కనీస జాగ్రత్తలు పాటించాలని,దీపావళి పండుగను సంతోషంగా, సురక్షితంగా జరుపుకోవాలని,ప్రజలు ఎటువంటి ఇబ్బంది లేకుండా పండుగ ను ప్రశాంత వాతావరణంలో పండుగ ను జరుపుకోవాలని, కుటుంబ సభ్యుల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రశాంతంగా దీపావళి పండుగను జరుపుకోవాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత.!

జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

సంబంధిత అధికారులకు ఆదేశాలు



ఇబ్రహీంపట్నం నవంబర్ 9 ప్రజాజ్యోతి: సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 26 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించి 19, ఇతర శాఖలకు సంబంధించి 07, మొత్తం 26 దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు డాక్టర్ కె. కిరణ్మయి, చంద్ర రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి వెలుగుల సంబరాలు

సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్

హాజరైన అగ్రికల్చర్ ఏవో గోపాల్



కొత్తూరు నవంబర్ 09 (ప్రజా జ్యోతి) ఏ ఒక్క నిరుపేద కుటుంబం ఇల్లు లేదని చింతించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహాలలో దీపావళి సంబరాలు చేసుకునే విధంగా ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తుందని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. ఆదివారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అగ్రికల్చర్ ఏవో గోపాల్ హాజరై సర్పంచి తో కలిసి బాణాసంచి కాల్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అలాగే రాబోయే రోజుల్లో కూడా ప్రతి నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ గృహాలు అందించే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గౌస్, వార్డ్ సభ్యులు మామిడి భారతమ్మ,దేశాల జైపాల్, సహదేవ్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిక్ నగర్ నగర్ లో అప్పల వారి ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం

కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్





శేరిలింగంపల్లి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి కొండాపూర్ అంజయ్య నగర్ లో అప్పల వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన సదర్ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న బేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ... అప్పల గణేష్ యాదవ్,అప్పల కుమార్ యాదవ్, వినోద్ యాదవ్ ప్రతి సంవత్సరం సిద్దిక్ నగర్ అంజయ్య నగర్ లో ఘనంగా సదర్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని యాదవ సంఘం ఆధ్వర్యంలో అప్పల వారి కుటుంబ సభ్యులు ప్రతి ఏటా దీపావళి సదర్ శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అప్పల వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపిన భేరి రామచంద్ర యాదవ్ సదర్ పండుగ వాడవాడలా ఘనంగా నిర్వహించుకోవాలని పాడి పశువులు పై ఆధారపడి జీవిస్తున్న యాదవులు ఇతరులు కూడా ఈ యొక్క సదర్ పండుగలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది అన్నారు.ప్రతి ఒక్కరు ఐక్యమత్యంతో ఉండి కార్యక్రమాన్ని ఆనందంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అందరికీ దీపావళి సదర్ శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమంలో సందీప్ యాదవ్, నిఖిల్ యాదవ్,అప్పాల వారి కుటుంబ సభ్యులు యాదవ్ సంఘం నాయకులు కాలనీ పెద్దలు మహిళా సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దీపాల వెలుగుల్లో నాగారం.. మిన్నంటిన దీపావళి సంబరాలు!

ఆనందోత్సాహాల మధ్య వెలుగుల పండుగ -- బాణసంచా వెలుగులతో సందడిగా మారిన వీధులు

నాగారం, నవంబర్ 9 (ప్రజాజ్యోతి): వెలుగుల పండుగ దీపావళిని పురస్కరించుకుని నాగారం ప్రజలు ఆనందోత్సాహాలతో పండుగ సంబరాలు జరుపుకున్నారు. చిన్నాపెద్దా తేడా లేకుండా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి దీపావళి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇళ్లను రంగురంగుల విద్యుద్దీపాలు, మట్టి ప్రమిదలు, అందమైన ముగ్గులతో అలంకరించడంతో నాగారం ప్రాంతమంతా పండుగ శోభను సంతరించుకుంది. సాయంత్రం వేళ దీపాల వెలుగులు, ఆకాశంలో విరిసిన బాణసంచా కాంతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో బాణసంచా కాలుస్తూ ఆనందంగా గడిపారు. యువత, మహిళలు, వృద్ధులు పరస్పరం దీపావళి శు భాకాంక్షలు తెలియజేసుకుంటూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

చీకట్లను తొలగించే వెలుగుల పండుగ

దీపావళి కేవలం దీపాలు వెలిగించడం, బాణసంచా కాల్చడం మాత్రమే కాదని, మనుషుల మధ్య ప్రేమ, ఆప్యాయత, ఐక్యత, సోదరభావాలను పెంపొందించే గొప్ప పండుగ అని పలువురు స్థానికులు అభిప్రాయపడ్డారు. అజ్ఞానమనే చీకటిని జ్ఞానమనే వెలుగుతో తొలగించుకోవడం, చెడుపై మంచి సాధించిన విజయాన్ని స్మరించుకోవడమే దీపావళి పండుగ అసలైన సందేశమని పేర్కొన్నారు. ప్రతి ఇంటా వెలుగులు నిండినట్లే ప్రతి మనసులో మానవత్వం, ప్రతి కుటుంబంలో సంతోషం, ప్రతి సమాజంలో శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

ఆనందంతో పాటు సామాజిక బాధ్యత అవసరం

దీపావళి వేడుకల్లో ఆనందంతో పాటు పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సామాజికవేత్తలు సూచించారు. బాణసంచా కాల్చే సమయంలో చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకోవాలని, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు, పసిపిల్లలు, మూగజీవులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అధిక శబ్దం, వాయు కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణహితంగా పండుగలు జరుపుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతని గుర్తుచేశారు.

పేదల జీవితాల్లోనూ వెలుగులు నింపుదాం

దీపావళి సందర్భంగా మన ఇంటిని వెలిగించుకోవడంతో పాటు అవసరంలో ఉన్న కుటుంబాల జీవితాల్లోనూ ఆనందాన్ని నింపేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పలువురు ఆకాంక్షించారు. పేదలకు వస్త్రాలు, ఆహార పదార్థాలు అందించడం, ఒంటరిగా జీవిస్తున్న వృద్ధులను ఆదరించడం, నిరుపేద చిన్నారులతో పండుగ సంతోషాన్ని పంచుకోవడం ద్వారా దీపావళికి నిజమైన అర్థం చేకూరుతుందని పేర్కొన్నారు.

వెలుగులు ఇళ్లకే కాదు.. ప్రతి ఒక్కరి జీవితానికీ చేరాలి

పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించడంతో పాటు సమాజంలో ఐక్యతను



పెంపొందించాలని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ప్రతి కుటుంబంలో ఆరోగ్యం, ప్రతి మనసులో శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. నాగారం ప్రజల దీపావళి సంబరాలు ఆనందం, ఆత్మీయత, సామాజిక బాధ్యతల సమ్మేళనంగా నిలవాలని అభిలషించారు.

సమాజానికి సందేశం:

"దీపాలతో ఇంటిని వెలిగిద్దాం.. ప్రేమతో మనసులను గెలుద్దాం.. సేవతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ఆనందంగా పండుగ జరుపుకుందాం!"

బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్‌లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు.. విజిలెన్స్ అడిషనల్ డైరెక్టర్ రవికుమార్ హెచ్చరిక

బోయిన్‌పల్లి, నవంబర్ 9 (ప్రజా జ్యోతి): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్‌లో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ అడిషనల్ డైరెక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో ఎల్‌ఎనిో నేపథ్యంలో మార్కెట్‌లో జరుగుతున్న కూరగాయల క్రయవిక్రయాలు, ధరలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. కమిషన్ ఏజెంట్లు, వ్యాపారులు వినియోగదారులకు అధిక ధరలకు కూరగాయలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ నిర్ణయించిన ధరల ప్రకారమే లావాదేవీలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. మార్కెట్ యార్డులో అక్రమ వ్యాపార కార్యకలాపాలపై తగిన ఆధారాలతో ఫిర్యాదు అందితే వెంటనే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మార్కెట్ యార్డులో లైసెన్స్ కలిగిన వ్యాపారులు కాకుండా ఇతరులు కూడా కూరగాయల క్రయవిక్రయాలు నిర్వహిస్తున్నారనే సమాచారం తమ దృష్టికి వచ్చిందని,





త్వరలోనే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మార్కెట్‌లో అవినీతిని ప్రోత్సహిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్కెట్ యార్డులో పేరుకుపోతున్న చెత్తాచెదారం కారణంగా రైతులు, హమాలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మార్కెట్‌ను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత కాంట్రాక్టర్‌పై ఉందని, ఇప్పటికే పలుమార్లు హెచ్చరించడంతో పాటు తగిన సూచనలు చేసినట్లు వెల్లడించారు. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. మార్కెట్‌కు వచ్చే రైతులు, వినియోగదారుల సౌకర్యార్థం మంచినీటి ప్లాంట్‌తో పాటు మరుగుదొడ్ల సదుపాయాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని చెప్పారు. మార్కెట్ యార్డులో వాహనాల సంఖ్య పెరగడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారిందని, ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని విజిలెన్స్ అడిషనల్ డైరెక్టర్ రవికుమార్ వివరించారు.

హాస్టల్ భోజనం వికటించి..? 16 మంది విద్యార్థినులకు అస్వస్థత!

చేవెళ్లలో బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినులకు వాంతులు, విరేచనాలు

ఉదయం వండిన చికెన్ రాత్రి వడ్డించారంటూ విద్యార్థినుల ఆరోపణ

బయటి ఆహారం వల్లేనంటున్న ఆస్పత్రి యాజమాన్యం.. రంగంలోకి డీఎంహెచ్‌వో

చేవెళ్ల నవంబర్ 09 (ప్రజా జ్యోతి): పట్టణంలోని పట్నం మహేందర్ రెడ్డి ఆస్పత్రికి అనుబంధంగా ఉన్న బీఎస్సీ నర్సింగ్ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ కలకలం రేగింది. ఆదివారం రాత్రి భోజనం చేసిన 16 మంది విద్యార్థినులు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో తోటి విద్యార్థినులు వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యులు అత్యవసర విభాగంలో చికిత్స అందిస్తున్నారు. ఆహార నాణ్యతపై ఆరోపణలు.. ఆదివారం ఉదయం వండిన చికెన్‌ను రాత్రి భోజనంలో వడ్డించారని, అది తినడం వల్లే తమకు అస్వస్థత కలిగిందని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. అయితే బయట ఆహారం తీసుకోవడం వల్లే విద్యార్థినులు అనారోగ్యానికి గురయ్యారని ఆస్పత్రి యాజమాన్యం చెబుతున్నట్లు సమాచారం. దీంతో అస్వస్థతకు అసలు కారణంపై సందిగ్ధత నెలకొంది.

విద్యార్థినుల ఆరోగ్యంపై ఆరా..

సోమవారం ఉదయం డీఎంహెచ్‌వో డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, ఏఓ మహమ్మద్ షఫీయుద్దీన్ ఆస్పత్రిని సందర్శించారు. చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు తెలుసుకోవడంతో పాటు విద్యార్థినులు, హాస్టల్ సిబ్బందిని విచారించారు. హాస్టల్‌లో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తు చేసింది.







గీత కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

గీత పని వాళ్ళ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుధాకర్ గౌడ్

ముడిమ్యాలలో గీత పనివాళ్ల సంఘం సభ్యత్వ నమోదు



చేవెళ్ల నవంబర్ 09(ప్రజా జ్యోతి): గీత కార్మికుల హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ సంఘటితమై పోరాడాలని తెలంగాణ రాష్ట్ర గీత పనివాళ్ల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం. సుధాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గీత వృత్తిదారులకు ఆయన సభ్యత్వాలు అందజేశారు.గీత కార్మికులకు వృత్తిపరమైన ఆంక్షలు తొలగించాలని, సొసైటీలకు భూములు కేటాయించాలని, జీవో 610 ప్రకారం ప్రతి గ్రామానికి భూమి అందించాలని కోరారు. గీత కార్మికులకు పెన్షన్లు మంజూరు చేయడంతో పాటు తాటి, ఈత, ఖర్జూర వనాల పెంపకానికి ప్రభుత్వం సహకారం అందించాలని డిమాండ్ చేశారు. సంఘాన్ని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు బలోపేతం చేసేందుకు కమిటీలు ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్గని ఈశ్వరయ్య గౌడ్, మల్గని చెన్నయ్య గౌడ్, మల్గని బాల్ చెట్టి గౌడ్, సూర్యాపేట రమేష్ గౌడ్, సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మల్గని సతీష్ గౌడ్, సూర్యాపేట మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి జోన్‌లో ప్రజావాణి కార్యక్రమం

ప్రజల వినతులు సేకరణ జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్



శేరిలింగంపల్లి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి, వారి సమస్యలను అధికారులతో కలిసి తెలుసుకున్నారు.పురపాలక సేవలకు సంబంధించిన పలు అంశాలపై ప్రజల నుండి వినతులు అందాయి. అన్ని ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.శేరిలింగంపల్లి సర్కిల్ లో 8, మియాపూర్ సర్కిల్ లో 5, అమీన్పూర్,సర్కిల్ లో 3,నర్సింగ్ సర్కిల్లో 5,పటాన్చెరు సర్కిల్ లో 2 జోనల్ కార్యాలయంలో 6,వినతులను స్వీకరించారు.ప్రజల సమస్యలను సమర్థవంతంగా,వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రజాభిముఖ,పారదర్శక పాలన అందించడమే మా లక్ష్యమని ఈ ప్రజావాణి కార్యక్రమం ద్వారా మరోసారి స్పష్టం చేస్తున్నామని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ తెలిపారు.

ఇంటింటికీ ఇంకుడు గుంతలే లక్ష్యం!

గొల్లగూడలో పంచాయతీ పాలకవర్గం సంకల్పం

చేవెళ్ల, నవంబర్ 9 (ప్రజా జ్యోతి): ప్రతి వర్షపు చుక్కను ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడమే తమ లక్ష్యమని గొల్లగూడ గ్రామ సర్పంచ్ నిర్మల నర్సింలు అన్నారు. గ్రామంలోని ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించేలా పంచాయతీ పాలకవర్గం కంకణబద్ధమైందని తెలిపారు. 'ఇంటింటికీ ఇంకుడు గుంత' నినాదంతో వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకించేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ వర్షపు నీటిని సంరక్షించాలని, ఇంకుడు గుంతల నిర్మాణానికి సహకరించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇంజమూరి రాజేందర్ గౌడ్, వార్డు సభ్యులు స్వాతి మల్లేష్, లక్ష్మి శంకరయ్య, అల్వాల్ కుమార్, పతేపూర్ మనోహర్ గౌడ్, శంకరమ్మ గుజరయ్య, దోసాడా లావణ్య మల్లేష్, చంద్రయ్యల శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి సింధు, గ్రామ పెద్దలు ముకుందం గురుస్వామి, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన చేవెళ్ల కాంగ్రెస్ నేతలు

జన్మదిన, దీపావళి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



చేవెళ్ల నవంబర్ 09(ప్రజా జ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుయ్యని శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన, దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై చర్చించారు. పార్టీ అభివృద్ధికి మరింత కష్టపడి పనిచేయాలని సీఎం వారికి సూచించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఖబడ్దార్ కోటయ్య.. నీ వైఖరిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య

భూమి పట్టా చేయాలని రెండో రోజు కొనసాగిన దీక్ష

పట్టా చేస్తానని కాలయాపన.. మోసం చేస్తున్న కోటయ్య



యాచారం, నవంబర్ 09 (ప్రజాజ్యోతి): ధర్మన్నగూడలో నిరుపేద కుటుంబం తెరటి పుణ్యాలు తెరటి నిర్మల తమ భూమిని తమకు పట్టా చెయ్యాలని చేపట్టిన నిరాహార దీక్ష రెండో రోజు కొనసాగింది. దీక్షకు .ఆ గ్రామ సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపింది. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య మాట్లాడుతూ.. సర్వే నంబర్ 167 లో 3-20 ఎకరాలా భూమికి ఆకుల కోటయ్య పట్టా చేస్తానని 1992 లో అగ్రిమెంట్ చేసి కొడుకు పేరుమీద పట్టా చేయడాన్ని నిరసిస్తున్నామని అన్నారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూమి లో కోటయ్య కు టెనెంట్ ఉండడంతో 1992 లో తెరటి పుణ్యాలు తెరటి నిర్మలమ్మ కుటుంబానికి పట్టా చేస్తానని డబ్బులు తీసుకొని అగ్రిమెట్ చేశాడని పేర్కొన్నారు. 40 ఏళ్ళు కావస్తున్న అడిగినప్పుడల్లా పట్టా చేస్తానని కాలయాపన చేస్తూ మోసం చేస్తున్నారని చెప్పారు. ఆకుల కోటయ్య కొడుకు ఆకుల శ్రీనివాస్ కు పట్టా చేశారని ఇది చాలా దుర్మార్గమన్నారు. సదరు భూమిని తామే సాగు చేస్తున్నామని పీఎస్ లో కేసు పెట్టారని ఇలా బాధిత కుటుంబీకుల్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. ఖబర్దార్ కోటయ్య ఆటలు సాగవని ఆయన వైఖరిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. బాధితులకు కోటయ్య భూమి పట్టా చేసే వరకు సిపిఎం పార్టీ వారికి అండగా ఉంటూ పోరాడుతుందన్నారు. నిరాహార దీక్షలో పలువురు నాయకులు బాధిత కుటుంబీకులు పాల్గొన్నారు.

మెగా రైతు మేళాకు మొయినాబాద్ మండలం నుంచి 265 మంది తరలింపు

ఐదు బస్సుల్లో రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళల ప్రయాణం




మొయినాబాద్: నవంబర్ 09 (ప్రజా జ్యోతి) కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం హకీంపేటలో నిర్వహిస్తున్న మెగా రైతు మేళా కార్యక్రమానికి మొయినాబాద్ మండలం నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, మహిళా సంఘాల సభ్యులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 265 మంది రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు ఐదు ప్రత్యేక బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. మెగా రైతు మేళాలో పాల్గొని వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, రైతులకు అందుబాటులో ఉన్న వివిధ పథకాలు, వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన అంశాలపై అవగాహన పొందేందుకు రైతులు ఆసక్తి చూపారు. అదేవిధంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు కూడా ఉత్సాహంగా కార్యక్రమానికి బయలుదేరారు. రైతులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా మెగా రైతు మేళాపై మండలంలో నెలకొన్న ఆసక్తి స్పష్టమైంది. ఐదు బస్సుల ద్వారా అందరినీ కార్యక్రమానికి తరలించే ఏర్పాట్లు చేశారు.


యాదవుల సంస్కృతి సాంప్రదాయాలకు సదర్ పండగ ప్రతిక

బండి రవి యాదవ్

శంషాబాద్ ఇంద్రారెడ్డి నగర్ లో సదర్ పండగ ఉత్సవం

ఇంటి వద్ద ప్రత్యేక పూజలు చేసి సదరు చాల్లో పాల్గొన్న బండి రవి యాదవ్





రాజేంద్రనగర్, నవంబర్ 09 (ప్రజా జ్యోతి) యాదవుల సంస్కృతి సాంప్రదాయాలకు సదర్ పండగ ప్రతిక అని బండి రవి యాదవ్ అన్నారు. సదర్ పండగ ఉత్సవాలలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సర్కిల్ కొత్వాల్ గూడ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి నగర్ కాలనీలో బండి రవి యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి తన ఇంటి వద్ద ప్రత్యేక పూజలు చేసి దున్నపోతును అలంకరించి సదరు ఉత్సవాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ సందర్భంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబిగా నిలుస్తుంది అన్నారు. యాదవ సోదరులందరూ ఐక్యతతో, ఆత్మగౌరవంతో, సాంప్రదాయపద్ధంగా చేసుకునే ఏకైక పండగ సదర్ ఉత్సవ పండగ అన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

కొకూర్ భారత్ నగర్ చిరకాల సమస్యకు మోక్షం.. రిటైనింగ్ వాల్, మెట్ల నిర్మాణానికి ముందడుగు



అల్వాల్ నవంబర్ 9(ప్రజా జ్యోతి) మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని యాప్రాల్ డివిజన్ కొకూర్ భారత్ నగర్‌లో హనుమాన్ టెంపుల్ స్ట్రీట్ వద్ద దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రిటైనింగ్ వాల్, ప్రతిపాదిత మెట్ల నిర్మాణ పనులకు సంబంధించి కీలక ముందడుగు పడింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ చొరవతో ఈ సమస్య పరిష్కారం దిశగా అధికారులు చర్యలు చేపట్టారు.స్థానికుల విజ్ఞప్తి మేరకు మైసంపల్లి హనుమంతరావు నాయకత్వంలో ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో భాగంగా గత జూన్ 19, 2026న మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఐఏఎస్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. తాజాగా వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ ప్రతిపాదిత నిర్మాణ పనులకు సంబంధించి అవసరమైన కొలతలను సేకరించారు. ప్రస్తుతం పనులకు సంబంధించిన అంచనాల (ఎస్టిమేషన్స్) తయారీ ప్రక్రియ కొనసాగుతోంది.ఈ సందర్భంగా తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. అంచనాల ప్రక్రియ పూర్తయిన అనంతరం నిర్మాణ పనులు త్వరితగతిన కార్యరూపం దాల్చేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మాధవరావు, ఉమాదేవి, హరిబాబు, జగన్నాథం, లక్ష్మి, వెంకటేష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొని తమ సమస్యలను అధికారులకు వివరించారు.

ఎమ్మెల్యేను కలిసిన సిపిఎం పార్టీ శ్రేణులు

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



యాచారం, నవంబర్ 09 (ప్రజాజ్యోతి): సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ ఆధ్వర్యంలో మేడిపల్లి నక్కర్తకు చెందిన పలువురు సిపిఎం పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఎస్సీ కమ్యూనిటీ భవనం, హైమాస్ట్ వీధిదీపాల మంజూరి, నిరుపేద కుటుంబాలైనా 8 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, సిపిఎం పార్టీ ఆఫీస్ వద్ద సిసి రోడ్ల పనులు ఇతర పలు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను వినతిలో కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 25 లక్షలు, హైమాస్ట్ లైట్లు, సీసీ రోడ్లు మంజూరు చేశారని చెప్పారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు నరసింహ ఇతర నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు సభ్యులు మహేష్, వంగూరి మనోహర జంగయ్య, పలువురు నాయకులు ఎమ్మెల్యేలు కలిసిన వారిలో ఉన్నారు.

చందానగర్‌లో రైతులకు ఖేతీ బచావో అభియాన్‌పై అవగాహన

నేల ఆరోగ్య పరిరక్షణతోనే అధిక దిగుబడులు సాధ్యం.. రైతులకు శాస్త్రవేత్తల సూచనలు





మొయినాబాద్: నవంబర్ 9 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండలం మొయినాబాద్ క్లస్టర్ పరిధిలోని చందానగర్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు 'ఖేతీ బచావో అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేల ఆరోగ్య పరిరక్షణ, భూసార పరీక్షలు, సుస్థిర వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్రీడా మెట్ట పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు కె. శ్రీనివాస్, డా. ఏ. గోపాలకృష్ణ రెడ్డి పాల్గొని రైతులకు వ్యవసాయంలో పాటించాల్సిన మెళకువలను వివరించారు. భూసార పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగం, పంటల మార్పిడి, నేల సారాన్ని కాపాడే పద్ధతులు, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే విధానాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవాలని సూచించారు. స్వల్పకాలిక పంటలు, పప్పుధాన్యాల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకొని నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని శాస్త్రవేత్తలు వివరించారు. ఆధునిక, సుస్థిర వ్యవసాయ పద్ధతులను రైతులు అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. అనురాధ, వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ సర్పంచ్ మురళి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం.. చర్యలు తీసుకోవాలని డిమాండ్

ఉప సర్పంచ్ శిరీష వెంకటేష్ యాదవ్

సక్రమంగా విధులు నిర్వర్తించని పంచాయతీ కార్యదర్శి

అందుబాటులో లేని సేవలతో ప్రజలకు ఇబ్బందులు

మధ్యాహ్నం 2 గంటలకే తాళం వేసి వెళ్లిన కార్యదర్శి

అధికారుల దృష్టికి తీసుకెళ్లిన మారని కార్యదర్శి తీరు



యాచారం, నవంబర్ 09 (ప్రజాజ్యోతి): విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్న మల్కీజ్‌గుడ పంచాయతీ కార్యదర్శి రాచకొండ మమతపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ఉప సర్పంచ్ శిరీష వెంకటేష్ యాదవ్ డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శి ఎన్నో రోజులుగా అరకొరగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని ఉప సర్పంచ్ ఆరోపించారు. విధుల్లోకి ఎప్పుడొస్తుందో ఎప్పుడు వెళ్తుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. సమయానికి కార్యాలయానికి రావడంలేదని వచ్చినా మధ్యాహ్నం 2 గంటల వరకే తాళం వేసి వెళ్తుందని చెప్పారు. విధుల్లో బాగంగా సోమవారం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్ళిందేమోనని ఆరా తీయగా అక్కడ కూడా లేదని చెప్పారు. చివరికి మరొకరితో ఫోన్ చేయించగా కార్యదర్శి ఇంటి వద్దే ఉన్నట్లు తెలిసిందని చెప్పారు. ప్రజోపయోగ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు తమ సమస్యలు విన్నవించుకోవడానికి కార్యాలయానికి వెళితే ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ప్రజలకు అందుబాటులో సేవలందించకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న కార్యదర్శిని వెంటనే బదిలీ చేయాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు. క్రమంగా విధులు నిర్వర్తించని విషయాన్ని పలుమార్లు ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లామని అయినా కార్యదర్శి తీరు మారడం లేదని మండిపడ్డారు. విషయాన్ని కలెక్టర్ పరిశీలించి కార్యదర్శిని వెంటనే బదిలీ చేయాలని కలెక్టర్ ను కోరారు.

మహేష్ గౌడ్ వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మిర్యాల రాఘవరావు





శేరిలింగంపల్లి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి): దీపావళి పండుగ సందర్భంగాఅందరు సుఖ సంతోషాలతో ఉండాలని పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ గార్లను ప్రభత్వం సలహాదారులు వేము నరేందర్ రెడ్డిగార్లను.పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ను కల్సి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల చిన్న రాఘవ రావు,సుబ్బారావు.అందె శ్రీ రాము మూర్తి, డిసిసి ప్రెసిడెంట్. దాసరి రావు.బద్దం కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్తీక శోభ.. శివనామస్మరణ!

కొనగట్టు శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు

భక్తులతో కిటకిటలాడిన ఆలయం



చేవెళ్ల నవంబర్ 09(ప్రజా జ్యోతి): కార్తీకమాసం తొలి రోజు కొన గట్టు శివాలయం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. మాసం తొలి రోజును పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. తెల్లవారుజాము నుంచే పరమశివుడికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. భక్తులు శివయ్యను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీకమాసం శివారాధనకు ఎంతో విశిష్టమైనది కావడంతో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. అభిషేకాలు, పూజా కార్యక్రమాలతో కొనగట్టు శివాలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. స్వామివారిని దర్శించుకున్న భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం!

అర్హులైన వారందరికీ సొంతింటి కల సాకారం చేస్తాం: ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

కొత్తింట్లో తొలి దీపావళి.. లబ్ధిదారుల కుటుంబాలతో ఎమ్మెల్యే ఆత్మీయ పలకరింపు



అబ్దుల్లాపూర్ మెట్/ నవంబర్ 09 (ప్రజాజ్యోతి): పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం తుర్కయంజాల్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి ఆయన దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహాల్లోకి అడుగుపెట్టి తొలి దీపావళి జరుపుకుంటున్న లబ్ధిదారుల కుటుంబాలను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వారి సంతోషంలో భాగస్వాములయ్యారు. పండుగను మరింత ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్‌తో కలిసి లబ్ధిదారులకు నూతన వస్త్రాలను ఆత్మీయ కానుకగా అందజేశారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి బాణాసంచా కాల్చి దీపావళి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల కేరింతలు, కుటుంబ సభ్యుల చిరునవ్వులు, కొత్తింట్లో తొలి పండుగ ఆనందంతో తుర్కయంజాల్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గుండా భాగ్యమ్మ ధన్‌రాజ్, డివిజన్ అధ్యక్షులు ఓర్సు శ్రీనివాస్, కోషిక ఐలయ్య, సీనియర్ నాయకులు దేశాగౌని లక్ష్మయ్య గౌడ్, దాసరి సుధాకర్‌రెడ్డి, సామ భీంరెడ్డి, పుల్లగుర్రం విజయానంద్‌రెడ్డి, గౌని వీరస్వామి గౌడ్, గుడ్ల అర్జున్, గుడ్ల తిరుమల్లేష్, మేతరి దర్శన్, దేశాగౌని రాజు గౌడ్, కొల్లూరి నిరంజన్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణరెడ్డి, నాయకులు చెక్క ధన్‌రాజ్, వెంకట్, వార్డు ఆఫీసర్ సురేష్, జవాన్ శివ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలెక్టర్, ఎమ్మెల్యే దీపావళి సంబరాలు

కనకమామిడిలో నూతన గృహాల వద్ద లబ్ధిదారులతో కలిసి పండుగ వేడుకలు

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య శుభాకాంక్షలు

కనకమామిడి సర్పంచ్ శ్రీదివ్య మురళీధర్ రెడ్డి





మొయినాబాద్: నవంబర్ 09 (ప్రజా జ్యోతి) చేవెళ్ల నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి అధికారులు, ప్రజాప్రతినిధులు దీపావళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నివాసాల వద్ద ఈ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. నూతనంగా నిర్మించుకున్న ఇళ్లలో దీపావళి పండుగను జరుపుకుంటున్న కుటుంబాలతో కలిసి పండుగ ఆనందాలను పంచుకున్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద దీపావళి వేడుకల్లో పాల్గొని వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సొంతింటి కల నెరవేరి కొత్త ఇళ్లలో పండుగ జరుపుకోవడం సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలకు సొంత ఇళ్లు సమకూరడం వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని స్థానికులు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు చేరుకొని వారితో పండుగ జరుపుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు, అధికారులకు మధ్య ఆత్మీయ అనుబంధం మరింత బలపడింది. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ తహసిల్దార్ గౌతమ్ కుమార్, ఎంపీడీవో హిమబిందు, ఎంపీఓ విక్రాంత్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కలె శ్రీకాంత్, కనకమామిడి గ్రామ సర్పంచ్ దివ్య మురళీధర్ రెడ్డి, వార్డు సభ్యులు మల్లారెడ్డి, ఆలూరి మహేష్ యాదవ్, యాదగిరి చారి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి చిలుకానగర్ డివిజన్లో డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ల కొరకు నూతన ప్రతిపాదనలు వెంటనే తయారు చేయండి

ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, నవంబర్ 9,(ప్రజాజ్యోతి): ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యం లో వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్లో జిఎం సంతోష్ మరియు డీజీఎం లు వివిధ డివిజన్లకు సంబంధించిన మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారునియోజకవర్గంలోని అన్ని డివిజన్లో వాటర్ పైప్ లైన్ల కొరకు డ్రైనేజ్ నూతన పైప్లైన్ల కొరకు సమీక్ష సమావేశం నిర్వహించారు ఉమ్మడి చిలుక నగర్ డివిజన్ కి సంబంధించిన ప్రతిపాదనలు చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి అందజేయడం జరిగింది.ఉమ్మడిచిల్కానగర్ డివిజన్ నూతన డ్రైనేజీ వాటర్ పైప్లైన్ల ప్రతిపాదనలు లక్ష్మారెడ్డి సమీక్ష సమావేశంలో చర్చించారు.

వాటి వివరాలు

ఉమ్మడి చిల్కానగర్ డివిజన్ కి సంబంధించిన చిలుకానగర్ మరియు బీరప్ప గడ్డ ప్రాంతానికి సంబంధించిన నూతన డ్రైనేజీ పైపులైన్లు మరియు వాటర్ పైప్లైన్ల కొరకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కు అందజేశారు



చిలుక నగర్ డివిజన్ లో
1) చిలికానగర్ గుట్ట పైన మార్కండేయ టెంపుల్ ఎదురు గల్లీలో ,
2) కుమ్మరి కుంటలో,
3) నవోదయ కమ్యూనిటీ హాల్ పక్కన వీధిలో,
4)మల్లికార్జున్ నగర్ అవుట్ లెట్ కొరకు,
5) పీర్ల కొట్టం నుండి మల్లికార్జున్ నగర్ అవుట్లెట్ కొరకు,
6) చిల్కానగర్ మర్రిచెట్టు ప్రాంతంలో
7)మహిళా భవన్ వెనుకాల వీధిలో నూతన సేవరేజ్ పైప్ లైన్ కొరకు
అదేవిధంగా ...
బీరప్ప గడ్డ డివిజన్
శివరేజ్ పైప్ లైన్ కొరకు ...



1)కళ్యాణపురి లో చెన్నయ్య వీధిలో శివరేజ్ పైప్లైన్ కొరకు
2) విశాతత్ ఎంక్లేవ్ లో
3) రాఘవేందర్ నగర్ కాలనీలో
4) కళ్యాణ్పురి మర్రిచెట్టు ప్రాంతంలో
5) బాలాజీ ఎంక్లేవ్ రమణన్న వీధిలో
6) శ్రీనగర్ కాలనీలోని పలు వీధుల్లో నూతన సేవరేజ్ పైప్ లైన్ కొరకు నూతన ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు అధికారులకు ఆదేశించడం జరిగింది
కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కొక్కొండ జగన్, జల్లి మోహన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, మాస శేఖర్, రామాంజనేయులు,ఎండీ షఫీ, అబ్బు బాయ్, మొదలగు వారు పాల్గొన్నారు.

దీపావళి టపాసుల నిప్పురవ్వతో క్లబ్‌హౌస్ దగ్ధం

యెన్కెపల్లి సమీపంలోని సోలార్‌లో అగ్నిప్రమాదం..

పూర్తిగా కాలిపోయిన భవనం

సకాలంలో చేరుకోని ఫైర్ ఇంజన్.. భారీగా ఆస్తి నష్టం

మొయినాబాద్: నవంబర్ 09 (ప్రజా జ్యోతి) దీపావళి పండుగ వేళ టపాసుల నిప్పురవ్వలు అగ్నిప్రమాదానికి కారణమయ్యాయి. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి సమీపంలోని సోలార్‌లో ఉన్న క్లబ్‌హౌస్ పూర్తిగా దగ్ధమైంది. దీపావళి వేడుకల్లో భాగంగా టపాసులు కాలుస్తుండగా ప్రమాదవశాత్తు నిప్పురవ్వ క్లబ్‌హౌస్‌పై పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు సమాచారం. మొదట చిన్నగా ప్రారంభమైన మంటలు క్రమంగా భవనం మొత్తం వ్యాపించాయి. దీంతో క్లబ్‌హౌస్‌లో ఉన్న సామగ్రి మంటలకు ఆహుతైంది. మంటలను అదుపు చేసేందుకు అక్కడున్న వారు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. మంటల తీవ్రత పెరగడంతో భవనం మొత్తం అగ్నికి ఆహుతైంది. చూస్తుండగానే క్లబ్‌హౌస్ పూర్తిగా కాలిపోయి బూడిదగా మారింది.

సకాలంలో చేరుకోని ఫైర్ ఇంజన్

అగ్నిప్రమాదం జరిగిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఫైర్ ఇంజన్ సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకోలేదని స్థానికులు ఆరోపించారు.



అగ్నిమాపక వాహనం ఆలస్యంగా రావడంతో మంటలు మరింతగా వ్యాపించి భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ ఘటనతో స్థానికంగా ఆందోళన నెలకొంది.

భారీగా ఆస్తి నష్టం.. జాగ్రత్తలు పాటించాలి

దీపావళి సంబరాల సమయంలో జరిగిన ఈ అగ్నిప్రమాదం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని, భవనాలు, గడ్డి, ఇతర మండే వస్తువులకు దూరంగా బాణసంచా కాల్చాలని పలువురు సూచిస్తున్నారు.



అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించేలా అగ్నిమాపక శాఖ అధికారులు అందుబాటులో ఉండాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ప్రమాదంలో ఎవరైనా గాయపడ్డారా, ఎంతమేర ఆస్తి నష్టం వాటిల్లిందనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సదర్ ఉత్సవాల్లో విషాదం.. బాలుడు మృతి

ఎల్బీనగర్, నవంబరు 9: (ప్రజా జ్యోతి) మన్సూరాబాద్‌లో ఆదివారం రాత్రి నిర్వహించిన సదర్ ఉత్సవాల్లో విషాదం చోటుచేసుకుంది. ఉత్సవాల్లో గేదెను పట్టుకుని ఉన్న 16 ఏళ్ల బాలుడు రాత్రి 9.40 గంటల సమయంలో అకస్మాత్తుగా కుప్పకూలాడు. వెంటనే అతడిని కామినేని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు క్రైమ్ నంబర్ 1469/2026 కింద బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 194 ప్రకారం కేసు నమోదు చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, మృతికి గల కారణాలను నిర్ధారించనున్నారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వికారాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జానకి



బషీరాబాద్, నవంబర్ 9, ప్రజా జ్యోతి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పుట్టినరోజు, దీపావళి శుభాకాంక్షలు తెలిపిన వికారాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జానకి.
ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంఘాల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో మరింత శక్తిని ప్రసాదించాలని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని, ఈ రాష్ట్రానికి ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, ఇంకా ముందు ముందు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కోరుకుంటున్నామని జానకి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

సీఎం బహిరంగ సభకు భారీగా తరలివెళ్లిన బషీరాబాద్ మండల రైతులు కాంగ్రెస్ కార్యకర్తలు



బషీరాబాద్ 9 ప్రజా జ్యోతి వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల వివిధ గ్రామల కాశింపూర్ దామర్ చెడ్ జీవన్గి నవాంద్గి మంతటి రెడ్డి ఘనాపూర్ అల్లాపూర్ పలు గ్రామల రైతులు కాంగ్రెస్ కార్య కర్తలు గ్రామం నుంచి సీఎం బహిరంగ సభకు గ్రామస్తులు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. సభలో పాల్గొనేందుకు గ్రామ ప్రజలు ఉత్సాహంగా తరలివెళ్లారు గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నరు.

ఖాసింపూర్ తాండలో తీరిన మంచినీటి సమస్య

బాద్లాపూర్ తాండ సర్పంచ్ ప్రకాష్ చౌరవ



బషీరాబాద్ నవంబర్ 9 ప్రజా జ్యోతి: వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం బాద్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఖాసింపూర్ తాండలో గత కొన్ని రోజులుగా నెలకొన్న మంచినీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. తాండలోని బోరుకు మరమ్మతులు చేయించడంతో పాటు నూతన మోటారును ఏర్పాటు చేయించి సర్పంచ్ ప్రకాష్ నీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో తాండవాసులకు మంచినీటి ఇబ్బందులు తొలగడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ ప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కొడంగల్‌కు వెళ్తే భయమెందుకు రేవంత్ రెడ్డి..?

కార్యకర్త అంత్యక్రియలకు వెళ్తున్న పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్‌పై మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆగ్రహం



పరిగి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి): కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మృతి చెందగా, ఆయన అంత్యక్రియలకు వెళ్తున్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేయడాన్ని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కార్యకర్త అంత్యక్రియలకు కూడా వెళ్లనివ్వరా.. ఇదెక్కడి ప్రజా పాలన అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరణించిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న నాయకులను పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామికమని మహేష్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో కనీస మానవతా విలువలకు కూడా చోటు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. రాష్ట్ర పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కొడంగల్‌కు వెళ్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎందుకంత భయమని ప్రశ్నించారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం సరికాదన్నారు. రానున్న రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని, రేవంత్ రెడ్డి ఓటమి ఖాయమని కొప్పుల మహేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

బ్రహ్మం విగ్రహాన్ని ధ్వంసం చెయడం హెయమైన చర్య :

నిందితులను కఠినంగా శిక్షించాలి.

విగ్రహాన్ని పునఃప్రతిష్టాపన చెయ్యాలి.

తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుడు : దరువు అంజన్న

కుత్బుల్లాపూర్ నవంబర్ 9(ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నర్సాపూర్ మండలం చింతకుంట గేట్ దగ్గర ఉన్న బ్రహ్మం గుడిలో గల విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం హెయమైనలిబ్రహ్మం విగ్రహాన్ని ధ్వంసం చెయడం హెయమైన చర్య నిందితులను కఠినంగా శిక్షించాలి.విగ్రహాన్ని పునఃప్రతిష్టాపన చెయ్యాలి. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుడు దరువు అంజన్న మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం చింతకుంట గేట్ దగ్గర ఉన్న బ్రహ్మంగారి గుడిలో గల విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం హెయమైన చర్య అని భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుడు దరువు అంజన్న అన్నారు, కుత్బుల్లాపూర్ లో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మం కేవలం ఒక విశ్వకర్మలకే పరిమితం కాదని సమాజంలో ఉన్నటువంటి అన్ని వర్గాలకు ఆయన అనుసరణీయుడని, సమాజానికి జ్ఞానబోధ చేసి మహోన్నతమైనటువంటి కాలజ్ఞానాన్ని అందించిన జ్ఞాని అని, అంతటి మహానుభావుని విగ్రహాన్ని ధ్వంసం చేయడం క్షమించరా నేరం అని అన్నారు, వెంటనే ప్రభుత్వం చొరవ చూపి ఒక ఎకరం భూమిని కేటాయించి, నూతన ఆలయాన్ని నిర్మించి, విగ్రహాన్ని పునర్ ప్రతిష్టించేల చర్యలు చేపట్టాలని దానికి తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. చర్య అని భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుడు దరువు అంజన్న అన్నారు, కుత్బుల్లాపూర్ లో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మం కేవలం ఒక విశ్వకర్మలకే పరిమితం కాదని సమాజంలో ఉన్నటువంటి అన్ని వర్గాలకు ఆయన అనుసరణీయుడని, సమాజానికి జ్ఞానబోధ చేసి మహోన్నతమైనటువంటి కాలజ్ఞానాన్ని అందించిన జ్ఞాని అని,



అంతటి మహానుభావుని విగ్రహాన్ని ధ్వంసం చేయడం క్షమించరా నేరం అని అన్నారు, వెంటనే ప్రభుత్వం చొరవ చూపి ఒక ఎకరం భూమిని కేటాయించి, నూతన ఆలయాన్ని నిర్మించి, విగ్రహాన్ని పునర్ ప్రతిష్టించేల చర్యలు చేపట్టాలని దానికి తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలు నల్లగొండ జిల్లాలో నవంబర్ 15న ర్యాలీ సభను జయప్రదం చెయ్యండి పోస్టర్ విడుదల



యాలాల్ నవంబర్ 9 ప్రజా జ్యోతి యాలాల మండల కేంద్రం లో రైతు సంఘం జాతీయ మహాసబల పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్లయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా లోని 20 మండలాలు కరువు జిల్లాగా ప్రకటించాలీ.2వేల కోట్ల నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు విడుదల చేయాలి.రైతులకు పేదలకు రేషన్ ధర 16 రకాల సరుకులు బియ్యశీ,నూనె, పప్పులు, చింతపండు,చక్కర ఇతర సరుకులు ఉచితంగా ఇవ్వాలి ఉపాధి హామీ పనులు 200రోజులకు పెంచాలి.రోజు కూలి 600ఇవ్వాలి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి. ప్రభుత్వ ఫారెస్టు భూమిలో సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి.అతివృష్టి అనావృష్టి వల్ల పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి రైతు బీమా రైతు బంధు అమలు చేయాలి.జిల్లాలో ప్రభుత్వం అభివృద్ధి పేరుతో పేదల భూములు కోల్పోతున్న వారికి 2013 యాక్ట్ అమలు చేసి పరిహారం అందించాలి జిల్లాకు సాగునీరు తాగునీరు కృష్ణ జిల్లాల నుండి వికారాబాద్ వరకు అందించాలి.రైతుల పంటలకు సబ్సిడీ రుణాలు ఎరువులు పచ్చడి లు ఇవ్వాలి రైతన్న ఆదుకోవాలని అన్నారు రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై సమస్యలు ఆందోళన పోరాటంలో నిర్వహిస్తున్న రైతు సంఘం మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో రైతులు పిట్ల నర్సిములు, రాములు,రాంచందర్, శివప్ప,చరణ్ కుమార్, వి.లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జీవనాడి కాళేశ్వరం ప్రాజెక్టు

కేసీఆర్ కు పేరు వస్తుంది అని నీళ్ళు ఎత్తలేదు

ఎమ్మెల్యే డి .సుధీర్ రెడ్డి

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కన్నెపల్లి ,మేడిగడ్డ బ్యారేజ్ దగ్గర పోయిన వాళ్లను తీవ్రమైన పదజాలంతో మాట్లాడాడు. బర్రెలు కాసేవారు చిన్నవారు కాదు.....వాళ్ళు పైసా పైసా కూడబెట్టి మంచి ఉన్నతమైన స్థానం కు ఎదిగారు. నన్ను బర్రెలు కాసేవారు అంటే నేను బాధపడను. నివు మాత్రం ఎలాంటి కష్టం లేకుండా భూమిపై కన్నువేసి అక్రమంగా సంపాదించినవని ఎమ్మల్యే సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం అయన మీడియాతో మాట్లాడారు. మేము కన్నెపల్లి మేడిగడ్డ బ్యారేజ్ సందర్శించి నీళ్ళు పోతున్నాయి ఎత్తండి అన్నాం. ఇరువై వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నది ఎత్తండి అని మేము చెప్పడం జరిగింది. ఎన్డీఎస్ఏ కూడా రిపోర్ట్ కన్నెపల్లి నుండి నీటిని లిఫ్ట్ చేయచ్చు అని చెప్పింది. రాష్ట్రంలో ఉన్న కరువు కరణం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఎందుకంటే ఉన్న నీళ్లను ఎత్తకుండా కిందికి వదిలారు. నీకు కక్ష్యసాదింపు లో బాగంగా కేసీఆర్ కు పేరు వస్తుంది అని నీళ్ళు ఎత్తలేదు గత వర్షాకాలంలో నీళ్లు ప్రవాహం ఎంత ఉన్నదో తెలుసు. 93.5దగ్గర నీటి ప్రవాహం ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయవచ్చు. అక్కడ నుండి పంపు హౌస్ కు వెళ్ళడం జరిగింది అక్కడకు వెళ్తే మమ్ములను లోపలికి రాకుండా పోలీస్ లు అడ్డుకున్నారు. అక్కడ లోపలికి పోకుండా అడ్డుకోవడంతో మాకు అనుమానం వచ్చింది ఎందుకుంటే మేడిగడ్డ దగ్గర శబ్దం వచ్చింది అందుకే ఇక్కడ కూడా కన్నెపల్లి దగ్గర లోపలికి రానివ్వలేదని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు దగ్గర బరాజ్ లేదు మోటర్లతోనే పంపింగ్ చేస్తున్నారు సీతారామ దగ్గర కూడా బారజ్ లేదు. .పట్టిసీమ దగ్గర కూడా బరాజ్ లేదు..కానీ నీటి పంపింగ్ అవుతుంది . బ్యారేజ్ ఎప్పుడూ అవసరం నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పుడు ఎండాకాలంలో అసరం అవుతుంది. తెలంగాణ జీవనాడి కాళేశ్వరం ప్రాజెక్టు అని అనేక సందర్భాల్లో నిరూపితం అయింది. మేము పోయి నిలదీసిన తర్వాత దేవాదుల ప్రాజెక్టు మోటర్లు ఆన్ చేసి ఒక్క రోజు రెండు రోజు నడిపించి ఆఫ్ చేశారు. 80నుండి 120రోజుల పాటు నీటిని లిఫ్ట్. చేసుకునే అవకాశం మనకు ఉన్నది లిఫ్ట్ చేయకుండా ఎన్డీఎస్ఏ సాకు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వకుండా తమాషా చేస్తోంది. రాష్ట్రంలో రైతులు సాగుకు,త్రాగుకు నీటి సరఫరా లేక ఇబ్బందులు పడుతుంటే వీళ్ళు ఏం చేస్తున్నారు. దద్దమ్మ కేంద్ర మంత్రులు ఏం చేస్తున్నట్లు . రిటైర్డ్ ఇంజనీర్ లను అవమానకరమైన మాటలు మాట్లాడుతాడు. రానున్న రోజుల్లో హైద్రాబాద్ లో త్రాగు నీటి సమస్య వస్తె ప్రజలే నిన్ను నివు కోరుకున్న ట్రీట్మెంట్ ఇస్తారు. హైద్రాబాద్ ప్రజలు చాలా తెలివైన వారు నీ తమ్ముడు 9తరగతి చదివి ఇప్పుడ స్వచ్ బయో కు చైర్మన్ అవుతాడు అల్లుడికి మెడికవర్ హాస్పిటల్.....ఇంకో తమ్ముడు కు ఇంకో కంపెనీ. నీ



మనవడికి ఫుట్ బాల్ ఇస్తామని మెస్సి ఇక్కడకు తెప్పిస్తివి. నీ అన్న తిరుపతి రెడ్డి ఏం పదవి లేకున్న కొడంగల్ లో కలెక్టర్ సైతం సెల్యూట్ చేస్తాడు . కేసీఆర్ పెట్టిన ఎస్టిపి ల ద్వారా గ్రీన్ వాటర్ సప్లై చేస్తున్నారు.అది కేసీఆర్ ఘనతనే. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తాం అంటున్నావ్ నీతో సాధ్యం కాదు.

దేశంలో అనేక రాష్ట్రంలో డ్యామ్ లు కొట్టుకుపోయి అక్కడకు ఎన్డీఎస్ఏ పోదు ఎలాంటి రిపోర్ట్ ఇవ్వదు ముందస్తు ప్రణాళికలు లేకుండా ఉంటే నష్టం వస్తుంది అని ముందే ప్లాన్ చేశాం .యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను కూడా భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కేసీఆర్ ఆలోచన చేశారు. నీ భాషను సరిచేసుకోవాలి అని మేము కోరుతున్నాం. జైపాల్ రెడ్డి పేరు మీద జిల్లా ఏర్పాటు చేయాలని పేపర్ లో చూస్తున్నాం. జైపాల్ రెడ్డి పేరు తీస్తే ఆయన ఎంత కోపం ఉండేనో అందరికీ తెలుసు. తిరుపతి రెడ్డి ఏం పదవి ఉన్నది అని కలెక్టర్, ఆర్డీఓ లు రావాలి నిందు సభలో రెవెన్యూ మంత్రి పచ్చి అబద్ధాలను మాట్లాడాడు. టీమ్స్ హాస్పిటల్ నిర్మించడానికి వచ్చినప్పుడు మా ముఖ్యమంత్రి కేసీఆర్ ను నేను రిక్వెస్ట్ చేశాను....ఒక్క రిజర్వాయర్,కావాలి..పార్క్ కావాలి....పోలీస్ స్టేషన్ కావాలి అని అడిగాను. వెంటనే జీవో ఇచ్చారు ....అప్పుడు కానీ ఈ ప్రభుత్వం వచ్చాక జీవో రద్దు చేశారుని అన్నారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ పది ఏండ్ల ప్రభుత్వం లోపల కేసీఆర్ హయంలో ఏం చేయలేదని అంటున్నాడు రేవంత్ రెడ్డి. నేను మూడు ఏండ్లలో అన్ని చేశాను అంటున్నాడు పది ఎండల్లో తెలంగాణ ఎట్ల ఉండే....ఇప్పుడు మూడు ఎండల్లో తెలంగాణ ఎట్ల ఉన్నది ఒక్కసారి చూస్కో. మేము అప్పుడు టిడిపి లో ఉన్నాం అనాడు కాలిపోయిన మోటర్లు అసెంబ్లీ ముందు తెచ్చి ధర్నా చేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎంత ఘోరంగా ఇబ్బందులు పడ్డారు. అప్పుడు ఇదే రేవంత్ రెడ్డి ధర్నాలో కూసున్నారు. ఎస్సార్ ఎస్పీ కాలువ పూర్తి అయిన తర్వాత 5;6జిల్లాలోకి నీళ్ళు రావాలి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, మహారాష్ట్ర లో కాంగ్రెస్ పార్టీ,కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నది కానీ చుక్క నీళ్లు రాలేదు. అప్పుడు మేము పెద్ద ఎత్తున ఆందోళన చేశాం.ఢిల్లీలో కూడా పెద్ద ఎత్తున ధర్నాలు చేశాం. బాబ్లీ ప్రాజెక్టు కోసం ధర్నాలు చేస్తే రేవంత్ రెడ్డి ఎక్కడ ఉన్నాడు. మేము చివరికి సుప్రీం కోర్టు కు కూడా వెళ్లడం జరిగింది. నాడు కేసీఆర్ హయంలో ఎక్కడ కూడా కరువు మండలాలు లేవు....అప్పుడు వరద నష్టం ఉండే.....ఇప్పుడు కరవు నష్టం అంటున్నారు. దేవాదుల ప్రాజెక్టు వద్ద నీటిని ఎత్తిపోసి నీళ్లు ఇచ్చాం. ఆరోజు రాత్రి మేడిగడ్డ దగ్గర బాంబు పేలింది అని అక్కడ రైతులు అంటున్నారు. ఏదో కుట్ర జరిగినది అని అంటున్నారు.దేవాదుల ప్రాజెక్టు దగ్గర ఇప్పుడు కూడా టు టీఎంసీల నీరు ఉన్నది రాష్ట్రంలో కరువు తెచ్చింది నివు...కరోనా సమయంలో అన్ని రాష్ట్రాలు,దేశాలు చేతులెత్తేశాయి.కానీ కేసీఆర్ అధైర్య పడకుండా ధైర్యం చెప్పారు. ప్రతి ఒకరిని కాపాడుకుంటాను అని కేసీఆర్ చెప్పారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి మాత్రం నాకు సంబంధం లేదు అని చేతులు ఎత్తేశాడు. చంద్రబాబు నాయుడు అనేక సందర్భాల్లో అన్నారు కరువు వచ్చిన తెలంగాణకు ఇబ్బంది లేదని అన్నారు. తెలంగాణలో భూముల రెట్లు పెరిగాయి అన్నారు.ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితి లేదు మిషన్ భగీరథ పథకం ఇక్కడ అమలు చేసిన తర్వాత ఆ పథకం కేంద్రం అమలు చేసింది దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీళ్ళు ఇస్తే పాలకుర్తి నీ ఎందుకు కరువు మండలంగా ప్రకటించావు. కరెంట్ పరిస్థితి ఏంటి....అప్పుడు 24గంటల కరెంట్ ఇచ్చారు. ఇక్కడ కాదు మాట్లాడాల్సింది ఊర్లోకి వెళ్ళి పోలీస్ లు లేకుండా రా పోదాం ప్రజలను అడుగుదాం. పెన్షన్ లు ఎక్కడ పోయాయి..మహిళలకు ఫ్రీ బస్ అన్నావ్ మగవారికి డబుల్ ఛార్జీలు చేశావు. నేను రాజకీయంగా ఎప్పటి నుండో ఉన్నా మా నాన్న రాజకీయ నాయకుడు...నివు ఏంటి ప్రింటింగ్ ప్రెస్ నడిపించే వాడివి గోడల మీద రాసేవాడివి.....అది కూడా రెంట్ కట్టకపోతే ఓనర్ నోటీస్ ఇచ్చాడు. బ్రోకర్ మాటలు నమ్మి ప్రజలు మోసపోయారు..ఇంకా మోసపోరని అన్నారు. మా నాయకులను అనడం ఏంటి.....నేను 7సార్లు గెలిచాను. నివు ఏంటి....గడుపు వస్తె గెలుస్తావు నీ గురించి అంత తెల్సు.. డబ్బు అంత కొడంగల్ లో పెడుతున్నావ్ అక్కడ కూడా నిన్ను చి కొడుతున్నారు నేను రైతు కుటుంబంలో పుట్టాను...వరంగల్ జిల్లా ప్రజలు నన్ను ఆదరిస్తారు . నివు బద్మాష్ వీ....దొంగ సర్టిఫికెట్ లు దొంగ పనులు. మేడిగడ్డ ను రిపేర్ చేసేందుకు మూడు నెలల్లో చేసి చూపెడుతాం అన్నారు హరీష్ రావు ఎందుకు అప్పజెప్పడం లేదు ఇప్పటికైన రాష్ట్రం బాగు చెయ్యి.. రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయింది.నీళ్ళు ఇవ్వు అన్ని మండలాలను ప్రకటించి ఆర్థిక సాయం చెయ్యి. విత్తనాలు కొంటే డిక్లరేషన్ ఇవ్వాలని అంట...మాకు ఏం సంబంధం లేదని ఇదెక్కడి పరిస్థితి. గడ్డం గురించి మాట్లాడతారా.....ఎవరికి నష్టం వచ్చినప్పుడు వాళ్ళు పెంచుతారు తీసేస్తారు ..నేను కూడా ముప్పై ఏండ్లు పెంచాను మొన్న ఆరు ఏండ్లు తీసేసాను...ఇప్పుడు మళ్ళీ పెంచుతున్నానని అన్నారు.

ముఖ్యమంత్రి బహిరంగ సభకు కదలిన కాంగ్రెస్ సైన్యం



యాలాల్ నవంబర్ 9 ప్రజాజ్యోతి తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించిన అక్కడ పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, కొత్త చేయూత పింఛన్ల పత్రాలను పంపిణీ చేశారు. సోమవారం వికారాబాద్ జిల్లాలోని లగచర్లలో బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తున్నారు. అందులో భాగంగా మండల పరిధిలోని అగ్గనూరు గ్రామ కాంగ్రెస్ సైన్యం పినమోని మంజుల బీమప్ప ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో సభను విజయవంతం చేసే దిశగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలతో ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

ఘోర రోడ్డు ప్రమాదం..

ఒకరు స్పాట్‌లో మృతి

రెండు బైకులు ఎదురెదురుగా ఢీ..

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

మృతుడు కడప జిల్లా బి.కోడూరు మండలానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

167బీ జాతీయ రహదారిపై ఉప్పలపాడు స్టేజి వద్ద ప్రమాదం

సీఎస్‌పురం : ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సీఎస్‌పురం మండలం ఉప్పలపాడు స్టేజి సమీపంలోని మైదుకూరు?సింగరాయకొండ 167బీ జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.కడప జిల్లా బి.కోడూరు మండలం హైత్రంపేటకు చెందిన 23 ఏళ్ల కొండా వెంకటసుబ్బారెడ్డి ఈ ప్రమాదంలో స్పాట్‌లోనే మృతిచెందారు. ఇటీవలే సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరిన వెంకటసుబ్బారెడ్డి వివాహితుడు కావడంతో కుటుంబంలో విషాదం నెలకొంది.అతనితో ఉన్న మామ సిద్ధారెడ్డికి కాలు విరగగా.. సీఎస్‌పురానికి చెందిన డ్రైవర్ పాశం వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై పి. వెంకటేశ్వరరెడ్డి క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో ఆసుపత్రులకు తరలించారు. పాశం వెంకటేశ్వర్లును ఒంగోలు తరలించగా.. సిద్ధారెడ్డిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

ఇరాన్‌పై మళ్లీ యుద్ధం..

అత్యంత అసంభవం:

ట్రంప్ : ఇరాన్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో మరోసారి యుద్ధం చేయాల్సిన పరిస్థితి తలెత్తే అవకాశాలు అత్యంత తక్కువ అని అన్నారు. అయితే.. ఇరాన్ అణు కార్యక్రమంపై చర్చలు, హోర్ముజ్ జలసంధిని మళ్లీ తెరిచే అంశాలపై గట్టి ఒప్పందం కుదరాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ డీల్‌కు ఇరాన్ అంగీకరించకపోతే తాము మరోసారి సైనిక దాడులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.పశ్చిమాసియాలో అమెరికా 3 విమాన వాహక యుద్ధనౌకలను మోహరించిందని, అవి పూర్తిస్థాయిలో పోరాటానికి సిద్ధంగా ఉన్నాయని ట్రంప్ తెలిపారు. ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలు, వంతెనలు సహా కీలక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా గుర్తించినట్లు వెల్లడించారు. అయితే.. వాటిని ధ్వంసం చేస్తే పునర్నిర్మాణానికి పదేళ్ల సమయం పట్టొచ్చని, అందుకే అలాంటి చర్యలు తీసుకోవడం తనకిష్టం లేదని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఇరాన్‌తో ఉద్రిక్తతలను తగ్గించేందుకు పశ్చిమాసియా దేశాలు దౌత్య ప్రయత్నాలను వేగవంతం చేశాయి. ఖతార్ రాజుతో ట్రంప్ చర్చలు జరిపారు. మరోవైపు.. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ.. సౌదీ అరేబియా, యూఏఈ, ఒమన్, పాకిస్థాన్, టర్కీ సహా పలు దేశాల ప్రతినిధులతో భేటీ అయ్యారు. అయితే.. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాత్రం చర్చల్లో తక్షణ పురోగతి కనిపిస్తోందని చెప్పలేమని స్పష్టం చేశారు. ఇరాన్ ప్రతిపాదనలు ఆమోదయోగ్యంగా లేవని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్: ప్రజల సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించి, వాటికి సత్వర పరిష్కారం చూపడమే ప్రజావాణి ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. అర్జీల స్వీకరణ, పరిష్కారం, పెండింగ్ వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు కచ్చితమైన సమాచారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో వస్తున్న ప్రతి అర్జీకి తప్పనిసరిగా రసీదు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష: ప్రజావాణి కార్యక్రమానంతరం పెండింగ్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. అత్యధిక దరఖాస్తులు పెండింగ్లో ఉన్న జిల్లా పంచాయతీ, పంచాయతీరాజ్, రిజిస్ట్రేషన్, విద్యుత్ శాఖ ఆర్టీసీ ఇరిగేషన్ తదితర శాఖల అధికారులను దరఖాస్తుల స్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణి దరఖాస్తులపై ఎట్టి పరిస్థితులను నిర్లక్ష్యం వహించరాదని ఆదేశించారు.ప్రతి దరఖాస్తు ను క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించి అర్జీదారుకు సమాచారం తెలియజేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కారం చేయలేని అర్జీలు వస్తే దరఖాస్తుదారులకు వివరంగా తెలియజేయాలని పేర్కొన్నారు.సీఎం ప్రజావాణికి సంబంధించిన అన్ని



దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ శాఖల వారీగా పెండింగ్ కోర్టు కేసులను పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. 4,880 అర్జీలకు పరిష్కారం:2026 మే నుంచి అక్టోబర్ వరకు జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి 5,943 అర్జీలు స్వీకరించగా, వాటిలో 4,880 అర్జీలను పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ కారణాలతో 1,063 అర్జీలు పెండింగ్లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి డిఆర్ఓ స్వామి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.